# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 5, మే 2023 | 16 పేజీలు


## తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని
# ప్రధానికి గవర్నర్‌గా లేఖ రాయాలి



- తెలంగాణ రైతులు దేశంలో భాగంకాదా?
- మేం కట్టే జీఎస్టి పన్నులు ఎంజాయ్ చేస్తారు
- మా కష్టాల్లో ఎందుకు సహకరించరు
- ప్రభుత్వంలో భాగస్వామి అయిన గవర్నర్‌కు రైతుల కష్టాలు కనిపించడం లేదా
- రైతులను ఆదుకోవడానికి రండి దగ్గరుండి నష్టాన్ని చూపిస్తాం
- గవర్నర్ తీరుపై విరుచుకుపడ్డ మంత్రి గంగుల కమలాకర్

2 లో..

# బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే ఏకైక పార్టీ బీజేపీ



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** కేసీఆర్ నియంత పాలనను వ్యతిరేకించే వాళ్లు, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలనుకునేవాళ్లంతా బీజేపీలోకి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ కోరారు.

- కేసీఆర్ నియంత పాలనను వ్యతిరేకించేవాళ్లంతా బీజేపీలోకి రావాలి
- పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీజేపీలోకి ఆహ్వానిస్తున్నాం
- జేపీఎస్‌లకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్







# ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**మొదటి పేజి తురువాయి..**



**వేములవాడ, ప్రభాతవార్త :** జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తూ ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అధికారులను ఆదేశించారు. గురువారం అగ్రహారంలో మిషన్ భగీరథ శుద్ధిజల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నీటి శుద్ధి ప్రక్రియలోని దశలను పరిశీలించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజీ వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్లా నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి శుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు రెండుసార్లు జిల్లాలోని ఓహెచ్ఎస్ఆర్‌లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతిరోజు నాలుగుసార్లు పరిశీలించాలన్నారు. ఇంకా జిల్లాలో ఏఏ గ్రామాలకు తాగునీరు వెళ్లడం లేదో పూర్తిగా తెలుసుకోవాలనా న్నరు. తాగునీటిరు వెళ్లని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలన్నారు. తనిఖీల్లో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజనీర్ విజయ్ కుమార్, మిషన్ భగీరథ ఇంట్రా కార్యనిర్వాహఖ ఇంజనీరు జానకి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, పబ్లిక్ హెల్త్ డిఈఈ ప్రసాద్, ఏఈఈ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహ జయంతి వేడుకలు



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో నరసింహ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురుషసూక్త, శ్రీసూక్త, మహన్యాసపూర్వక పూజలు, సహస్ర నామార్చన పంచోపనిషత్తులతో అభిషేకం, తదితర పూజలు నిర్వహించారు. అలాగే హారతి, మంత్రపుష్పం, చతుర్వేద అవధాన్యములు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం వేళలో భక్తులు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకొని పవిత్ర గోదావరి స్నానాలు అనంతరం స్థానిక లక్ష్మినరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు. ఉదయం నుండి రాత్రివరకు దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, దేవస్థానం ఈవో శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, అభివృద్ధి కమిటీ సభ్యులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్య డ్రైవింగ్‌తో వ్యక్తి దుర్మరణం

**- ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగే కారణం అంటున్న స్థానికులు**

**- మరొకరికి తీవ్ర గాయాలు, కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఆర్‌టీసీ బస్సు డ్రైవర్ రోడ్డుపై నిర్లక్ష్య డ్రైవింగ్ చేస్తూ ఒకరి మృతికి కారణం కాగా మరొకరు తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన మెడబోయిన మల్లేశం (55) అను రైతు వ్యవసాయ పొలం వద్ద వరి ధాన్యం కుప్పపై వేసిన పైకప్పు తొలగించటానికి వెళుతున్న క్రమంలో మరొక రైతు పత్తెం సంపత్ (42), కుమ్మం అనిల్ ముగ్గురు దారిలో కలవగా రోడ్డు పక్కన బైక్ ఉంచి నిల్చొని మాట్లాడుతున్న క్రమంలో ఎదురుగా హుజురాబాద్ నుండి హుస్నాబాద్‌కు వెళుతున్న (హుస్నాబాద్ డిపో) టీఎస్ 02 యూఏ 5657 నెంబర్ గల ఆర్‌టీసీ బస్సు డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసుకుంటూ రోడ్డు పక్కన మాట్లాడుకుంటున్న రైతుల్ని ఢీకొట్టడం, బైక్‌తో సహా మృతుడు మల్లేశంను కొంత దూరం మేరకు బస్సు ఈడ్చుకుంటూ వెళ్ళడంతో మల్లేశం తీవ్రగాయాలతో ఎగిరి పక్కకు పడ్డాడు. కొన ఊపిరితో ఉన్న మల్లేశంను 108 వాహనం సహాయంతో చికిత్స నిమిత్తం తరలించే మార్గ మధ్యంలోనే చనిపోయినట్లు తెలిపారు. పక్కన్నే ఉన్న మరొక బాధితుడు పత్తెం సంపత్‌కు కూడా తీవ్ర గాయాలవడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు, మృతి చెందిన మల్లేశం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. సంఘటన



స్థలంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి క్షతగాత్రులను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

**చూస్తుండగానే కళ్ళ ముందే ప్రమాదం జరిగింది.. ప్రత్యక్ష బాధితుడు కుమ్మం అనిల్**

తాము ముగ్గురం వరిధాన్యం కొనుగోలు గురించి రోడ్డు పక్కన నిల్చొని మాట్లాడుకుంటున్న నేపథ్యంలో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా ఫోన్ మాట్లాడుకుంటూ మీదకు ఎదురుగా దూసుకు రావడం క్షణాల్లో జరిగిపోయిందని, సంఘటనలో మల్లేశంకు, సంపత్‌కు తీవ్ర గాయాలవగా, తాను కొంచెం పక్కకు ఉండటం వలన తాను సేఫ్ అయ్యానని, ఈ క్రమంలో తన బైక్ కూడా ధ్వంసం అయిందని అంటున్నాడు. కానీ కళ్ళ ముందే ఆర్‌టీసీ బస్సు మల్లేశంను బైక్‌తో సహా ఈడ్చుకుంటూ తీసుకెళ్ళడం చూసి చాలా భయపడ్డానని ప్రభాతవార్తతో అంటున్నాడు. ఆర్‌టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్తే ఈ ప్రమాదానికి కారణం అని అంటున్నాడు.

# 8న జెఎన్టీయులో ఎల్రక్టికల్ ఇంజనీరింగ్ ఎఈఈ పరీక్ష

**సిబిటీ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) పద్ధతిలో ఎగ్జామ్**

**పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు రావాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిబిటి (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)పద్ధతిలో ఈ నెల 8న జగిత్యాల జిల్లాలోని కొండగట్టు జెఎన్టీయులో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఈఈ) పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష తెలిపారు. ఈ మేరకు ఆమె గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 8న జెఎన్టీయులో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎఈఈ) పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు విడతలుగా జరుగుతుందన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎఈఈ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. అభ్యర్థులు ఉదయం పూట జరిగే పరీక్షకు ఉదయం 9.30 గంటల కల్లా, మధ్యాహ్నం పూల జరిగే పరీక్షకు మధ్యాహ్నం 2 గంటల కల్లా పరీక్ష కేంద్రంలోకి వచ్చి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రధానికి గవర్నర్‌గా లేఖ రాయాలి

**మొదటి పేజి తురువాయి..**

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు కట్టే జీఎస్టీ పన్నులతో కేంద్రం ఎంజాయ్ చేయొచ్చు కానీ ఇవాల అదే ప్రజలు, రైతులు కష్టాల్లో ఉంటే కేంద్రం సహకరించకపోవడం దారుణమన్నారు. తెలంగాణ ప్రజలు దేశంలో భాగం కాద అని కేంద్రాన్ని, గవర్నర్‌ని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఎంపీలు చేయాల్సింది రాజకీయాలు కాదని, రాష్ట్ర ప్రజలకు, రైతులకు మద్దతుగా ఉండాలని, రైతుల కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని హితవు పలికారు. ధాన్యం కొనుగోళ్లు నిర్వహించే కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిభంధనలు సడలించాలని డిమాండ్ చేసారు. అందుకు అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. నేడు కల్లాల్లో తడిసిన ధాన్యంతో 67 కిలోల ఔటర్న్ రాదని, రైతులకు అండగా ఉండడం కోసం దీన్ని 50 కిలోకు తగ్గించాలని మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో రైతుల పంట పొలాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి తీవ్ర స్వరంతో తన ఆవేదన వెలిబుచ్చారు. చేతికొచ్చిన పంట నేలపాలైందని, రైతుబిడ్డగా పంట నష్టాన్ని చూసిన తీవ్ర ఆవేదనతో కలత చెందుతున్నానన్న మంత్రి, ఇప్పటికైనా తీవ్ర నష్టంతో సెన్సిటివ్గా ఉన్న రైతుల వద్దకు కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు వచ్చి రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే రాజకీయాలు మాని వారికి నష్టనివారణ కోసం చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వ కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నియమిస్తే గవర్నర్ రాష్ట్రానికి వచ్చారని, ఈ క్లిష్ట సమయంలో గవర్నర్ సైతం బాధ్యత తీసుకోవాలని, ఎఫ్‌సిఐ అధికారులను పిలిచి కేంద్రంపై ఒత్తిడి పెంచి రైతుల్ని ఆదుకోవడంలో కలిసి రావాలన్నారు. అవసరమైతే కల్లాల వద్దకు రావాలని, తాము సైతం పరిస్థితులను వివరిస్తామన్నారు. ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి మొదులు గ్రామస్థాయి ప్రతినిధుల వరకూ ప్రతి ఒక్కరం రైతుల కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, అదే బాధ్యతను గవర్నర్ సహా కేంద్ర మంత్రులు, ఎంపీలు, ప్రభుత్వ ప్రజాప్రతినిధులు తీసుకోవాలన్నారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదని, తెలంగాణ రైతు ఇబ్బందులు తొలిగించమని ఎక్కని కొండ, తొక్కని బండ లేదన్నారు. ఈ సమయంలో రైతులకు అండగా రాష్ట్ర ర్కారుకు సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ రైతులకు అండగా నష్టపరిహారం పదివేలు ప్రకటించారని దానికి అధనంగా కేంద్రం మరో 20వేలు ప్రకటించాలని, కేసీఆర్ తడిసిన ధాన్యం కొంటామన్నారు. మీరు నిబంధనలు సడలించండి. రైస్ మిలర్లను, ఎఫ్‌సిఐ అధికారులను పిలిచి ఔటర్న్‌పై నిర్ణయం తీసుకోండి. 68 కిలోల నుండి ఎంత తగ్గిస్తారో చెప్పండి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేసీఆర్ తేమ శాతాన్ని 17% నుండి 20%ని పెంచారని దీనికి మీరు ఆమోదం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులు, ప్రజలు భారతదేశంలో భాగస్వాములు కారా అని ప్రశ్నించారు. 43 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న కేంద్రంలో రైతులను ఆదుకునేందకు డబ్బులు లేవా లేక కేంద్ర పెద్దలకు మనుసు లేదా అని మంత్రి గంగుల కమలాకర్ ప్రశ్నించారు.

# బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే ఏకైక పార్టీ బీజేపీ

**మొదటి పేజి తురువాయి..**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 7 రోజులుగా జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులు మండుటెండలో గొడుగులు పెట్టుకుని సమ్మె చేస్తున్న సమాచారంతో బండి సంజయ్ వారి వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. గురువారం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో బండి సంజయ్ పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీజేపీలోకి రావాలని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈటల రాజేందర్‌తో విభేదాలున్నట్లు వస్తున్న వార్తలను తోసిపుచ్చారు. మేమంతా ఒక్కటే, మా అందరి లక్ష్యం ఒక్కటే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి బీజేపీ ఆధ్వర్యంలో రామరాజ్యాన్ని స్థాపించడమే ధ్యేయమని వాఖ్యానించారు. అందులో భాగంగా ఈటల రాజేందర్ సహా పార్టీ నేతలు ఇతర పార్టీల్లో ఉన్న నేతలను కలిసి బీజేపీలోకి ఆహ్వానిస్తున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. బీజేపీ పార్టీలో నాయకుల మధ్య ఎవరికి విభేదాలు లేవన్నారు. ఎవరో రావాలని బీజేపీ ఎదురు చూడటం లేదన్నారు. బీజేపీ శక్తివంతమైన పార్టీ. ప్రజలు మార్పు కోరుకుంటున్నరనీ, బీఆర్ఎస్‌ను అడ్డుకునే దమ్ము ధైర్యమున్న పార్టీ బీజేపీ మాత్రమేనని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాబోయేది బీజేపీ రామరాజ్యమే అని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే బిఆర్ఎస్‌కు ఓటేసినట్లేనని, కాంగ్రెస్ నుండి గెలిచిన వాళ్లంతా మళ్లీ వెళ్లేది బీజేపీలోకేనని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పాలనపట్ల పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. బీజేపీ సిద్ధాంతాలు, మోదీ విధానాలు నచ్చి బీజేపీలో చేరాలనుకునే వారిని ఆహ్వానిస్తామని చెప్పారు. జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శుల సమ్మెకు బండి సంజయ్ పూర్తి సంఘీభావం ప్రకటించారు. గ్రామాల అభివృద్ధిలో, కేంద్ర, రాష్ట్ర సంక్షమ్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వీరి పాత్ర కీలకమని, రాష్ట్రానికి అనేక అవార్డులు రావడం వెనుక వీరి శ్రమ ఉందన్నారు. నా వల్లనే అవార్డులు వస్తున్నాయని జబ్బలు కొట్టుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ విశ్వాస ఘాతకుడన్నారు. తల్లిదండ్రులు కూలీనాలీ చేసి చదివిస్తే కష్టపడి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలో చేరితే ప్రొబేషనరీ పేరుతో 4 ఏళ్లు జాప్యం చేయడం దుర్మార్గమన్నరు. అసెంబ్లీ వేదికగా జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు. కార్యదర్శులను ప్రభుత్వం ఎందుకు రెగులరైజ్ చేయడం లేదని, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న కార్యదర్శులను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏం చెబితే అది చేసే పోలీస్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎలక్షన్స్‌లో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాల పట్ల క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాటిని నివారించి ప్రజల, జంతువుల విలువైన ప్రాణాలని కాపాడాలని జగిత్యాల ఎస్ఈ సత్యనారాయణ డివిజన్ స్థాయి అవగాహన సదస్సులో తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు-నివారణ చర్యలు అనే ఆంశంపై మెట్‌పల్లి డివిజన్ ఇంజనీర్లు, ఉద్యోగులు, ఆర్తిజన్లు, అన్‌మ్యాన్డ్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ గత ఆర్థిక సం.లో సుమారు 32 మంది మనుషులు, 59 జంతువులు విద్యుత్ ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయారాని, ఇది దురదృష్టకరమని ఇందుకు గాను పక్కా ప్రణాళికలు రూపొందించి నెట్‌వర్క్ బలోపేతం చేయాలని తెలిపారు. ఉద్యోగులు విధుల పట్ల అలక్ష్యం వహించరాదని, ప్రమాదాలు ముందే గ్రహించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది తమ దృష్టికి వచ్చిన లైన్ల లోపాలు సెక్షన్ ఆఫీస్‌లో ఉన్న ఫీల్డ్ అబ్సర్వేషన్



రిజిష్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వాటి దిద్దుబాటుకు ఏఈ, ఏడిఈ అంచనాలు రూపొందించి మంజూరు పొందాలని తెలిపారు. ప్రతి కార్మికుడు తను పనిచేసే లైన్ గుర్తించి పూర్తి అవగాహన పొందాలని, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకున్న తర్వాతనే పోల్ ఎక్కాలని లేని యెడల ప్రాణాలకు ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డిఈ తిరుపతి, ఎమ్మార్డీ డిఈ రవీంధర్, ఏడిఈలు మనోహర్, శ్రీనివాసరావు, రాజబ్రహ్మాచారి, ఏఏఓ శంకర్, వివిధ మండలాల ఏఈలు, సుమారు 200 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# హరితహారంలో నాటారు... విద్యుత్ మరమ్మత్తుల పేరిట నరికారు...

## - అధికారుల నిర్లక్ష్యం - ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న ప్రజలు




ముత్తారం, ప్రభాతవార్త.

హరితహారంలో నాటిన మొక్కలు ఏపుగా పెరుగగా, విద్యుత్ తీగలకు తగులుతున్నాయని మరమ్మతుల పేరిట విద్యుత్ శాఖ అధికారులు నరికివేశారు. ఈ సంఘటన ముత్తారం మండలం లోని కాసర్లగడ్డ నుంచి అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో వెళ్లే మార్గంలో కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవుల శాతాన్ని పెంచేందుకు ప్రతిష్టాత్మకంగా ఒక వైపు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికీ విడతల వారిగా ప్రతీ సంవత్సరం వర్షాకాలం ఆరంభం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అయితే గతంలో ముత్తారం మండల కేంద్రంలో హరితహారం కింద నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. ఈ క్రమంలో అవి విద్యుత్ తీగలకు తగులుతున్నాయని, మరమ్మత్తుల పేరిట గురువారం విద్యుత్ శాఖ అధికారులు తీగలకు తగులుతున్న కొన్ని చెట్ల కొమ్మలను తొలగించగా, మరికొన్ని చెట్లను ఏకంగా కట్టింగ్ మిషన్ సహాయంతో పూర్తిగా నరికివేశారు. అయితే హరితహారంలో నాటే సమయంలో చెట్లు విద్యుత్ తీగలకు తగలకుండా పెరిగేలా మొక్కలను నాటించాల్సిన అధికారులు వారి నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి దాపురించింది. ఇది ఇలా ఉంటే విద్యుత్ శాఖ అధికారులు కూడా నిర్లక్ష్యంగా వహిస్తూ చెట్ల కొమ్మలను తీసివేయాల్సి ఉండగా, మళ్లీ పెరిగితే తీయాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో పూర్తిగా నరకడంతో ప్రజల పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అలా హరితహారంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగిన పర్యావరణ పరిరక్షణకు దోహద పడాల్సి ఉండగా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేలపాలై వచ్చి పోయే పశువులకు మేతగా మారింది.




# అఖిల భారత రైతు కూలీ సంఘం ధర్నా

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం రైతాంగ సమస్యలపై పెద్దపల్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు వెల్తురు సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా నాయకులు వేల్పుల సాంబయ్యలు మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతాంగం తీరని నష్టాలకు గురైందని, ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఐకెపి కేంద్రాల్లో వరి ధాన్యం నీటి పాలయ్యిందని అన్నారు. రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి మల్లేష్, బండి రాంచందర్, నాయకులు కాదాసి లింగమూర్తి, తిర్రి బాలక్రిష్ణ, పి.సంతోష్, నవీన్ గౌడ్, రిషి గౌడ్ తదితరులున్నారు.

# మెరుగైన అలవెన్స్‌లు, వేతన ఒప్పందానికి బిఎంఎస్ కృషి

## - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందంలో మెరుగైన అలవెన్స్‌లు, వేతన ఒప్పందం సాధించేందుకు బిఎంఎస్ కృషి చేస్తుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై గురువారం జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 11వ వేతన ఒప్పందంలో మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ సాధించడం ఒక చారిత్రాత్మకమైన ఒప్పందం అని అన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం బిఎంఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంస్థ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, మాదాసు రవీందర్, పెంచాల వెంకటస్వామి, జెల్ల తిరుపతి, ఎల్లావుల కోటయ్య, పోతరాజు భాస్కర్, ఆరెల్లి వెంకటరాజం, పోలు యాదగిరి, చీకట్ల మల్లేశం తదితరులున్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

## - ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సముద్రాల రమేష్ అన్నారు. గురువారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, ఎంపిటిసి అల్లం తిరుపతితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటి సమస్యలతో బాధ పడుతున్న పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించి, ఉచితంగా కళ్ల అద్దాలను అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిడిఓ బైరి వేణుమాధవ్, వైద్య సిబ్బంది వీరేశం, శ్రీనివాస్, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

# విభాగాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన పిహెచ్‌డి స్కాలర్

ముత్తారం, ప్రభాతవార్త.



ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నూతనంగా భౌతిక శాస్రత విభాగాధిపతిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం.శ్రీనివాస్‌ను ఉస్మానియా యూనివర్శిటి ఫిజిక్స్ పిహెచ్‌డి స్కాలర్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బేధ సంపత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -నియోజకవర్గ టిడిపి ఇంచార్జి ప్రవీణ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఇటీవల ఆకాల వర్షంతో నష్టపోయిన వరి, మామిడి, మొక్కజొన్న, రైతులను ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మానుక ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయని జిల్లా కలెక్టర్, మంత్రి స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతే రాఉ రైతు లేనిదే రాజ్యం లేదని ప్రభుత్వం ముందుకు వచ్చి రైతుల కళ్ళ నీళ్ళు తుడిచి అన్ని విధాలుగా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుల వరి, మామిడి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యంపేట వెంకటేష్, సాదూల్లా, మారుతి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# లండన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



లండన్‌లో జరిగిన కోరుట్ల ఎమ్మెల్యే మనువడి గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు-సరోజన దంప తులు గురువారం పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మనుమడు రిత్విక్‌రావు లండన్‌లోఇ యూనివర్సిటిలో గ్రాడ్యు యేషన్ పట్టాను అందుకున్న సంద ర్భంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొని మనుమడిని ఆశీర్వాదించారు.

# ఢిల్లీ వెళ్లిన సుడా చైర్మన్ జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ఆహ్వానం మేరకు కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఢిల్లీ వెళ్లారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో జివిఆర్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి కేటీఆర్ ను సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జూన్ 2 లోగా మన ఊరు మన బడి పనులు పూర్తి కావాలి

## -కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోనేలా అవగాహన కల్పించండి

## -అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

కరీంనగర్ ప్రభాతవార్త:



జూన్ 2లోగా మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి కావాలని అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ పరిధిలోని సదాశివ పల్లి, అలుగునూర్, రాంనగర్, దుర్గమ్మ గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులను పరిశీలించారు. పనులను జూన్ 2లోగా పనులను పూర్తి చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలన్నారు. కార్ఖానా గడ్డలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోనేలా అవగాహన కల్పించాలని అన్నారు. సఖి సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు, తహసిల్దార్ సుధాకర్, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ పర్యటన అడ్డుకుంటాం...

**- ఆర్ఎఫ్‌సిఎల్‌లో, ఓసిపి 5లో, మెడికల్ కళాశాలలో ఉద్యోగాల కుంభకోణాల లెక్క తేలుస్తారా ?**

**- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు వాపస్ ఇప్పించిన తరువాతే ఇక్కడికి మంత్రి రావాలి**

**- రామగుండం నగర పాలక అభివృద్ధిపై ప్రకటన చేయాలి - సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ డిమాండ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాలు పెట్టిస్తానని చెప్పి ఎమ్మెల్యే అనుచరులు ఒక్కో నిరుద్యోగి నుంచి ఏడు నుంచి పన్నెండు లక్షల రూపాయల వరకు అక్రమంగా వసూలు చేశారని, కొంత మంది ఎరువుల ఫ్యాక్టరీలో లోడింగ్, అన్‌లోడింగ్ విభాగంలో హమాలీ పని కల్పించారని, ఇంకా కొంత మందికి ఉపాధి కల్పించలేదని, కోట్లాది రూపాయలు ఎమ్మెల్యే అనుచరులతోపాటు ఇంకా వారి పార్టీలకు చెందిన రాజకీయ నాయకులను దళారులను ఏర్పరుచుకొని అందినకాడికి దండుకొని కోట్లాది రూపాయలు వసూలు చేసిన విషయాన్ని మంత్రి తేలుస్తారా అని సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ప్రశ్నించారు.

కుంభకోణంకి తెరలేపి బాధితులకు న్యాయం చేయకుండా అక్రమార్కులకు, అవినీతి పరులకు స్థానిక ఎమ్మెల్యే వంత పాడుతున్నారని, బాధితులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపించి బాధితులకు న్యాయం చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూ పూజ చేస్తా అని ఎమ్మెల్యే మాట్లాడటం సబబేనా అని ఆయన పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయకుండా, వసూలు చేసిన లక్షలాది రూపాయలు ఇప్పించకుండా అఖిల పక్ష కమిటీ వేసి కాలయాపన చేస్తూ ఆర్థిక నేరస్తులను కాపాడుతున్నారని ఆయన విమర్శించారు.



అదేవిధంగా నూతనంగా సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ప్రారంభమైన మెగా ఓసిపి 5 గోదావరిఖనికి విషమంగా మారిందని, రోజు మధ్యాహ్నం భూకంపం తెప్పించే విధంగా బ్లాస్టింగ్‌లు జరుగుతుంటే ఒక్క రోజు కూడా స్థానిక ఎమ్మెల్యే ప్రజల పక్షాన మాట్లాడకుండా ఓసిపి 5 కాంట్రాక్టర్లతో మిలాకత్తై కొంత మంది అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్‌లను, తన అనుచరులు, బ్రోకర్‌లుగా పెట్టుకొని స్థానిక నిరుద్యోగుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి ఉద్యోగాలు పెట్టించారని ఆయన ఆరోపించారు.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలలో కూడా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు అమ్ముకుంటూ, కాంట్రాక్టులు, కమీషన్లు దండుకోవడం ఎమ్మెల్యేకు, అతని అనుచరులకు అలవాటైపోయిందని ఆయన విమర్శించారు.

మున్సిపల్ కార్పొరేషన్‌లో చివరికి పారిశుద్ధ్య ఉద్యోగాలలో, డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు తదితర అంశాలపై జరిగిన అవినీతి అక్రమాలు జరిగాయని, వీటన్నింటిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉద్యోగాల కోసం జరిగిన కోట్ల కుంభకోణం, నిరుద్యోగుల ఆత మృత్యులు, ఆత్మహత్య ప్రయత్నాలు, బాధితులు తీవ్ర మనస్థాపం చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఇసుక మాఫియా, భూ మాఫియా అంతా అవినీతి మయంతో రామగుండం అభివృద్ధి శూన్యంగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రతి డివిజన్‌లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, మ ఉరికి కాలువలు లేవని, మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా వచ్చే నీరు అంతా లీకేజీ కారణంగా మురికి నీరు సరఫరా అవుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా రామగుండం నగర పాలక సంస్థను రామగుండం అర్బన్ డెవలప్‌మెంట అథారిటీగా మార్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

# వాతావరణ సమతౌల్యతను కాపాడుకునేలా మొక్కలను నాటుదాం

**-సామాజిక, సాంఘిక బాధ్యతతో మొక్కలను నాటాలి**

**-ర్రాష బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్ ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ గ్రామీణ మండలంలో బోమ్మకల్ శివారులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ విశిష్టఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్, మేయర్, ఐఎంఎ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన తాను, తన చిన్నతనంలో పెద్ద పెద్ద వృక్షాలు, పచ్చని ఆహ్లాదకరమైన మొక్కలతో వాతావరణ సమతౌల్యత ఎర్పడి కాలం వారిగా వాతవరణంలో మార్పులు చోటుచేసుకునేవని, మారుతున్న పరిస్థితుల దృశ్యా మొక్కలను తొలగించడంతో ఎండకాలంలో విపరీతంగా వానలుకురవడం, చలికాలంలో చలి తగ్గిపోవడం వంటి మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. వృక్షోరక్షతి రక్షితః అన్న చందంగా మనం మొక్కలు నాటడంతో పాటు సంరక్షిస్తే అవి మనల్ని, మన భవిష్యత్తు తరాలను కాపాడుతాయని అన్నారు. తాను ఎప్పుడు భవిష్యత్తు తరాల అభివృద్ధి కొరకు మాత్రమే ఆలోచిస్తూ పనిచేస్తానని, రాజకీయ అభివృద్ధి కొరకు కాదని, మంచి ఉద్దేశ్యంతో చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి మేముసైతం సహకారాన్ని అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



**-మేయర్ వై.సునీల్‌రావు మాట్లాడుతూ..**

మున్సిపాలిటీలలో హరితహారం కార్యక్రమం ద్వారా పచ్చని పర్యావరణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో బాధ్యతను రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చారని, ఆ దిశగా హరితహారంలో ప్రతిసారి మున్సిపల్ నిధులలో 10 శాతం గ్రిన్ బడ్జెట్ కింద మొక్కల కొరకు ఖర్చు చేయాలని చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.

**-జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ..**

డాక్టర్ వృత్తి ఎంతో బాధ్యాతయుతమైందని, రోగి ఆరోగ్య స్థితిని బట్టి త్వరగా వ్యాధిని నయం చేయడంలో డాక్టర్లు ఏవిధంగా కృషి చేస్తారో అదే విధంగా జిల్లా పరిపాలన కూడా ఉంటుందని అన్నారు. జిల్లాలో ఐఎంఏ ఆధ్వర్యంలో చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని, జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చేదిద్దడం ఒక్క ప్రభుత్వ ఆసుపత్రితో సాధ్యపడదని, ఆ దిశగా ప్రైవేటు ఆసుపత్రులు కూడా కృషి చేయాలని, సమిష్టి సహాకారంతో జిల్లాలో సంపూర్ణ ఆరోగ్యవంతమైన జిల్లా తీర్చిదిద్దగలమని అన్నారు. జిల్లాలో సిపిఆర్ విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో రాష్ట్రంలోనే జిల్లా వైద్యులు ముందున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ స్టేట్ ప్రెసిడెంట్ బి.ఎన్.రావు, బోమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్, ఎంపీపీ లక్ష్మయ్య, ఎంపీటీసీ లక్ష్మి, జిల్లా ఐఎంఏ ప్రెసిడెంట్ రామ్‌కిరణ్, డాక్టర్ కిషన్, జగన్మోహన్, బంగారు స్వామి, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.




# పంచాయితీ కార్యదర్శులకు జువ్వాడి సంఘీభావం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయితీ కార్యదర్శులు నిరవధికంగా సమ్మె గురువారంతో 7వ రోజుకు చేరుకుంది. కాగా గురువారం మెట్‌పల్లిలో జూనియర్ పంచాయితీ కార్యచీదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలపై వాళ్ళకి జరిగే అన్యా యాలపై పలు ఆంశాలపై మాటా ్లడారు. కోవిడ్ సమయంలో చేసిన సేవలకు జాతీయ అవార్డులు తెచ్చిపెట్టిన కానీ మిమ్మల్ని రాష్ట్ర ప్రభుత్వం ఇలా దిక్కు తోచని పరిస్థితిలోకి తేవడం మన దౌర్భాగ్యం అని సంఘీభావం తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చి వెంటనే మీ సేవలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కోరుకుంటుందని మీయొక్క సేవలు గ్రామాలభి వృద్ధికి నిదర్శనంగా నిలిచాయని పంచాయితీ కార్యదర్శులకు మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, సీనియర్ నాయకులు డా.బెజ్జారపు శ్రీనివాస్, న్యాయ వాదులు, అబ్దుల్ హఫీజ్, కొమురెడ్డి లింగారెడ్డి, ఇబ్రహీంపట్నం యువజన మండలాధ్యక్షుడు కోటగిరి చైతన్య, చెన్నూరి శివకుమార్, సంగెం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

జూనియర్ పంచాయితీ కార్య దర్శులను, ఔట్ సోర్సింగ్ పంచా యితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న మండల కేంద్రంలోని పంచాయితీ కార్యదర్శుల శిబిరాన్ని బిజెపి యువ నాయకుడు పూదరి నిశాంత్ కార్తీకేయ గురువారం సందర్శించి సంఘీభావం తెలిపి రూ.5వేలను ఆర్థిక సాయంగా ఆందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు మండల సర్పంచ్‌ల ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు దాహం తీరుస్తున్న శ్రీ సత్యసాయి సేవ సమితి చలివేంద్రం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :




జగిత్యాలలో కొత్త బస్టాండ్ సమీపంలో శ్రీ సత్యసాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో సత్యసాయి సేవా ఆధ్వర్యంలో ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం. నిత్యం వేలాది మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని వారికి అందుబాటులో వేసవిలో తాగునీరు ఏర్పాటు చేయడం అందులో ఇంకా మినరల్ నీరు అందించడం అభినందనీయమని ప్రయాణికులు భావిస్తున్నారు. ఈ చలివేంద్రంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ఈ వేసవి కాలం అంతా అందజేయబడుతుందని సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సంస్థల కన్వీనర్ బట్టు రాజేంధర్, చిటుమళ్ల లక్ష్మినారాయణ, అర్వపెల్లి ఆనంద్, కోటగిరి మహేంధర్, నలమాసు రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# జగిత్యాల వార్త

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## అధికారులు ప్రతిరోజు తనిఖీలు చేయాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.జగిత్యాల పట్టణ 20వ వార్డులో రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి,అంగడి బజార్లో రూ.30 లక్షలతో నిర్మించనున్న బట్టల వీధి వర్తకుల కోసం షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏర్పడక ముందు జగిత్యాల పట్టణ అభివృద్ధిని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు.గత మున్సిపల్లో అభివృద్ధి పనులకు చేసిన ఖర్చు కంటే నేడు డబుల్ నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.శంకర్ ఘాట్ గతంలో ఒక్కరూ వెళ్లే పరిస్థితి లేదని నేడం సుందరంగా చేసి అన్ని సౌకర్యాలు చేశామని,ఇల్లు లేని నిరుపేదలకు చాలా ఉపయోగంగా ఉంటుందని అన్నారు. జగిత్యాల యావర్రోడ్డును 100 మీటర్ల వెడల్లు చేసి ఆధునాతన డ్రైనేజి నిర్మాణం చేశామని అన్నారు.ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో రూ.15 లక్షల నిధులు పద్మశాలి సంఘానికి కేటాయించడం జరిగిందని ఇప్పటి వరకు రూ.50 లక్షల వరకు నిధులు కేటాయించామని అన్నారు.అన్ని సంఘం భవనాలకు అభివృద్ధికి నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు అనుమల్ల కృష్ణహరి, అడువాల జ్యోతిలక్ష్మణ్, క్యాదాసు నవీన్, కమిషనర్ నరేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు రవిచందు, క్యాషియర్ మానపురి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ భోగ రాజు, అంగడి బట్టల వర్తక సంఘం అధ్యక్షుడు ఎలిగేటి నర్సయ్య, సిరిపురం జితేందర్, ఒల్లల గంగాధర్, భోగ జీయర్, కుడిక్యాల సర్వేశ్వర్, దాసరి సుభాష్, అడెపు సత్యం, జయంత్ నేత, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి ఆలయంలో ఘనంగా పంచసూక్త అరుణ హోమం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో 108 స్తంభాలతో నిర్మాణమైన సూర్య భగవాన్ మహాలక్ష్మి సహిత,శ్రీ ధన్వంతరి దేవాలయం,పంచమ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం పంచసూక్త అరుణ హోమం జరిగింది.వేద బ్రహ్మణోత్తముల మంత్రోచ్ఛరణల మధ్య హోమం వైభవంగా జరిగింది.అనంతరం అన్నదానం జరిగింది.శుక్రవారం ధన్వంతరి కళ్యాణమ్ ఉంటుందని,కళ్యాణం అనంతరం, అన్నదాన కార్యక్రమం ఉంటుందని,నిర్వాహకులు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో డాక్టర్ రాజన్న, పాల్తేపు శంకర్, గట్టు రాజేంధర్, తవుటు రాంచంద్రం, విద్యాసాగర్రావు, ఆలయ అర్చకులు చిలకముక్కు నాగరాజు ఆచార్య,విష్ణు ఆచార్య, ఫణిమాధవాచార్య, మాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన తుంగూర్ సర్పంచ్ శ్రీమతిజితేంధర్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన దొసారపు బుచ్చవ్వకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.24 వేలు,నరిగే భాగ్యవ్వకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.14 వేలు విలువ గల చెక్కులను గురువారం తుంగూర్ సర్పంచ్ గుడిసె శ్రీమతిజితేంధర్ యాదవ్ అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు గుడిసె జితేంధర్,ఉప సర్పంచ్ పూదూరి రమేష్ పాల్గొన్నారు.ఇట్టి చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ జీవన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం కెసిఆర్కు,ఎమ్మెల్యే సంజయ్కుమార్కు ధన్యవాదాలు

### తెలిపిన కాంట్రాక్టు లెక్చరర్లు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ను కలిసి తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసినందుకు జూనియర్,డిగ్రీ,తదితర ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఉద్యోగాలను పర్మినెంటు చేసి తమ కుటుంబాలను ఆదుకున్నందుకు సిఎం కెసిఆర్కు,కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్కు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజేంధర్రావు,స్వప్న,మాధవి,రాజేశ్వరి,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు దాహం తీరుస్తున్న శ్రీ సత్యసాయి సేవ సమితి చలివేంద్రం

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*




జగిత్యాలలో కొత్త బస్టాండ్ సమీపంలో శ్రీ సత్యసాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో సత్యసాయి సేవా ఆధ్వర్యంలో ప్రయాణికులకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం.నిత్యం వేలాది మంది వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని వారికి అందుబాటులో వేసవిలో తాగునీరు ఏర్పాటు చేయడం అందులో ఇంకా మినరల్ నీరు అందించడం అభినందనీయమని ప్రయాణికులు భావిస్తున్నారు.ఈ చలివేంద్రంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ఈ వేసవి కాలం అంతా అందజేయబడుతుందని సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సంస్థల కన్వీనర్ బట్టు రాజేంధర్,చిటుమళ్ల లక్ష్మినారాయణ,అర్వపెల్లి ఆనంద్,కోటగిరి మహేంధర్,నలమాసు రాజశేఖర్,కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## సౌండ్ సైలెన్సర్ వాహనాల పట్టివేత

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



గత కొన్ని రోజుల నుండి శబ్ద కాలుష్యానికి గురిచేస్తున్న వాహన యజమానులపై చర్యలకు ఉపక్రమించినట్లు జగిత్యాల ట్రాఫిక్ రాము తెలిపారు.జగిత్యాల ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు సిఐ రామచందర్రావు ఆధ్వర్యంలో గురువారం శబ్ద కాలుష్యాంకు కారణం అవుతున్న వాహనాలను పట్టుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.గడిచిన నెల రోజులలో సౌండ్ పొల్యూషన్ శబ్ద కాలుష్యం చేసుకుంటూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న 35 సౌండ్ పొల్యూషన్ బైకులను గుర్తించి వాటిని పట్టుకున్నట్లు వెల్లడించారు.శబ్ద కాలుష్యం వాహనాలకు సైలెన్సర్లను తీపించి,కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను బిగించి,జరిమానా విధించడం జరిగిందన్నారు.శబ్ద కాలుష్యం చేసుకుంటూ తిరిగే వాహనాలని పట్టుకుని సైలెన్సర్లు తీపించడమే కాకుండా వాహన రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయబడుతుందని హెచ్చరించారు.

## అనారోగ్యం భరించలేక బావిలో బడి వృద్ధురాలు మృతి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గోవింద్పల్లి గ్రామానికి చెందిన గుర్రం మల్లవ్వ (65) సంవత్సరాల వృద్ధురాలు బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది.మల్లవ్వ గత కొద్ది సంవత్సరాల నుండి ఎలర్జీ, బివి, వాతంతో బాధపడుతున్నది.ఆమెకు వివిధ ఆసుపత్రిలో చూపించిన గాని వ్యాది నయం కానందు వలన జీవితంపై విరక్తి చెంది బుధవారం రోజున రాత్రి 9 గంటలకు భోజనం చేసి పడుకొన్నది.గురువారం తెల్లవారుజామున 4 గంటల వరకు ఆమె భర్తకు మెలకువ వచ్చిలేచి చూడగా మంచం నందు మల్లవ్వ కనబడకపోయే సరికి ఆమె గురించి చుట్టుప్రక్కల వెతుకుతుండగా అదే గ్రామానికి చెందిన గుర్రం పవన్కళ్యాణ్ యొక్క వ్యవసాయ బావిలో చనిపోయి తేలి ఉన్నది.మృతురాలు అనారోగ్య సమస్యల వలన బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని ఆమె భర్త గుర్రం హనుమండ్లు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ ఓల్డ్ హైస్కూల్లో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.1.60 కోట్లతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి,వీధి వర్తకుల కోసం నిర్మిస్తున్న షెడ్లకు సంబంధించి ఎలక్ట్రికల్ ట్రాన్స్పార్మర్ షిఫ్ట్ పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు చుక్క నవీన్,బొడ్ల రాజు,కమిషనర్ డా.నరేష్,డిఈ రాజేశ్వర్,నాయకులు కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# కన్నాల వెంకన్న ఆశీస్సులు అందరికి ఉండాలి

## - కాంగ్రెస్ నాయకుడు శ్రీనుబాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని కన్నాల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులుల అందరికి ఉండాలని పతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి ఆయన స్వామివారి పల్లకి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించారని స్వామివారి కృపతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అనా ్నరు. ఈ సందర్బ ంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సర్పంచ్ మంగ దామోదర్‌రెడ్డి,, కాంగ్రెస్ నాయకులు అయిలి ప్రసాద్, తోకల మల్లేశ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మలతో జూనియర్ పంచాయతీ క్యాదర్శుల నిరసన

అర్వపల్లి 04 ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గస్థాయి జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గురువారం అర్వపల్లిలో బతుకమ్మలాడి మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగరాజు, ఆయా మండలాల అధ్యక్షులు అరుణ్, గంగరాజు, మహేష్, జగదీష్, రాజు, మహిళ కార్యదర్శులు సరళ, జ్యోతి, భవాని, కావ్య, మహలక్ష్మి, మంగమ్మ, ఉమా, తేజశ్రీ, పుష్ప, రమేష్, తరుణ్, శోభన్, నెహ్రూ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా టేకుల సాగర్

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా హుజూరాబాద్ వార్త విలేకరి టేకుల సాగర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ తెలిపారు. గురువారం కరీంనగర్‌లో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు మైలారపు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కోంఢ్ర విజయ్ శంకర్, ఉపాధ్యక్షులు నమిండ్ల రాజేశ్వర్‌రావు, మెరుగు వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి రవి కుమార్, కోశాధికారిగా రాపాక శంకర్, సహాయ కార్యదర్శులుగా కీర్తి శ్రీకాంత్, సౌడమల్ల యోహన్, సతీష్, కార్యవర్గ సభ్యులుగా బొట్ల సదానందం, స్వామి, గునుకొండ సుదాకర్, కొమ్ము గణేష్, జక్కన్నపల్లి గణేష్, రాసమల్ల రాజేందర్, సుమంత్, మారుతి, రామగిరి విష్ణుమూర్తి, ఒదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దారుడ్యానికి దోహదపడుతాయి

## - ఎస్ఐ జన్ను ఆరోగ్యం

సైదాపూర్, ప్రభాతవార్త :



క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుడ్యానికి దోహదపడుతాయని సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం అన్నారు. గురువారం మండలంలోని ఆకునూరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రతికార సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలిబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలతో పాటు చదువుల్లోను రాణించాలన్నారు. ఈ శిక్షణ శిబిరం ఈ నెల 30 వరకు కొనసాగుతుందని, 14 సంవత్సరాల లోపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రకమంలో పిఈటి రాజ్‌కుమార్, మామిడి సురేష్, రాజు, తోటి బాలు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు చేసినా పట్టించుకోని పశువైద్య సిబ్బంది...

గంభీరావుపేట, ప్రభాతవార్త :

పాడి గేదె మృతిచెందిందని పశువైద్య సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రైతు కొమ్ము స్వామి గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మరో గేదె కుస్తులు పట్టుకొని ప్రమాదవశాత్తూ తన గేదె మృతిచెందినట్లు తెలిపారు. పాడి గేదెకు చెవిపోవుతో కూడిన ఇన్సూరెన్స్ కలిగి ఉందని మృతిచెందిన పాడి గేదెను వచ్చి చూడవలసిందిగా పశువైద్య సిబ్బందికి రెండు రోజులుగా విన్నవించినా తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతుల పట్ల అధికారులకు ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. అధికారులు పరిశీలించిన పక్షంలో తనకు ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా రాజేశ్వర్‌రావు

సైదాపూర్, ప్రభాతవార్త :



ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా సైదాపూర్ వార్త విలేకరి నమిండ్ల రాజేశ్వర్‌రావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ తెలిపారు. గురువారం కరీంనగర్‌లో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు మైలారపు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కోంఢ్ర విజయ్ శంకర్, ఉపాధ్యక్షులు టేకుల సాగర్, మెరుగు వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి రవి కుమార్, కోశాధికారిగా రాపాక శంకర్, సహాయ కార్యదర్శులుగా కీర్తి శ్రీకాంత్, సౌడమల్ల యోహన్, సతీష్, కార్యవర్గ సభ్యులుగా బొట్ల సదానందం, స్వామి, గునుకొండ సుదాకర్, కొమ్ము గణేష్, జక్కన్నపల్లి గణేష్, రాసమల్ల రాజేందర్, సుమంత్, మారుతి, రామగిరి విష్ణుమూర్తి, ఒదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ సభను విజయవంతం చేయాలి

## - ఎలాబోతారం సర్పంచ్ మ్యాకల శిరిష

సైదాపూర్, ప్రభాతవార్త :



ఈ నెల 5న హుస్నాబాద్‌లో నిర్వహించే ఐటి శాఖ మంత్రి కెటిఆర్ సభను విజయవంతం చేయాలని ఎలాబోతారం గ్రామ సర్పంచ్ మ్యాకల శిరీష - ముకుందారెడ్డి కోరారు. సైదాపూర్ మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందన్నారు. రైతు బంధు, రైతు భీమా, వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్య, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు, కంటి వెలుగు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు కొనుగోలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం.నాగేందర్ ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని మిర్యాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షం కారణంగా ధాన్యం మొలకెత్తే అవకాశాలు ఉన్నాయని వాతావరణాన్ని బట్టి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్వహకులు గోనే సంచులు, లారీలు సప్లై మిల్లర్లు ధాన్యం దిగుమతి ఆలస్యం వంటి సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట ఏపిఎం కరుణాకర్, పిఏసిఎస్ సిబ్బంది కనకటి శ్రీకాంత్,



నరేష్, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చేతి రాత ఇంగ్లీష్ మాట్లాడటంలో నైపుణ్యత కనబరచాలి

**-డిఈవో రమేష్**

**- విద్యార్థులు వేసవి శిక్షణని సద్వినియోగం చేసుకోవాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

విద్యార్థులు చేతిరాత ఇంగిష్ మాట్లాడటంలో నైపుణ్యత కనబరిచే విధంగా శిక్షణ అందిచాలని డిఈవో రమేష్ అన్నారు. గురువారం జిల్లా స్థానిక శివనగర్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ ఇంగ్లీష్ తరగతులని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా టీచర్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియెగం చేసుకోవాలని అన్నారు. చేతి రాత బాగుంటే మనకు సబ్జెక్టు పైన ఇష్టం ఏర్పడుతుందని అన్నారు. సిరిసిల్ల టీచర్ సొసైటి అధ్వర్యంలో చేతి రాత, ఇంగ్లీష్ తరగతు లను నేర్పించడం ఎంతో సంతోషకరం అన్నా రు. చేతి రాత బాగుంటే సబ్జెకు ట పైన ఇష్టం ఏర్పడు తుందని అ న్నారు. సొసైటి ద్వారా అందించబడే చేతి రాత, స్పోకెన్ ఇంగ్లీష్, అబాకాస్ బేసిక్స్, మా థ్స్ లని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సొసైటి అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, చైర్మన్ దేవరాజు, మల్లారపు పురుషోత్తం, శ్రీధర్, రాఘవేందర్ , బాలాగౌడ్, లక్ష్మినారాయణ, పరమేష్, సుభాష్ రెడ్డి మనోహర్, శ్రీనివాస్, సదానందం, శంకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ విజయవంతం చేయాలి

**కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దొమ్మటి సాంబయ్య**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

నిరుద్యోగ జంగ్ సైరన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ దొమ్మటి సాంబయ్య అన్నారు. గురువారం జిల్లా పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జ్ దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యంతోనే పేపర్ లీకేజిలు, స్వరాష్ట్రంలో నిరుద్యోగులను ప్రభుత్వం విస్మరిస్తుందని అన్నారు. 1200 బలిదానాలతో అదికారంలోకి వచ్చిన కేసిఆర్ ఒక లక్షా ఏడువందల నలభై ఉద్యోగాలు ఖాళిలు ఉన్నాయని ఉద్యోగ భర్తి చేయలేదని అన్నారు. బిశ్వల్ కమిటి లెక్కల ప్రకారం లక్ష పదుకొండు ఒక వేయ్యిఒక వంద నలభై ఏడు ఉద్యోగాలు ఖాళిలు ఉన్న కేవలం తొంభై ఒక వెయ్యి ఒక వంద ముప్పై అయిదు ఉద్యోగ ఖాళిలు మాత్రమే నోటిపికేషన్ మాత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. పెపర్ లీకేజితో లక్షల మంది నిరుద్యోగులు అయోమయంలో పడడం జరిగిందన్నారు. నిరుద్యోగుల అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. నిరుద్యోగ జంగ్ సైరన్‌కు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియంక గాంధి సభకు రావడం జరుగుతుందని అన్నారు. విద్యార్థి నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని మాటా తప్పిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు అది శ్రీనివాస్, అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలి

**- బిల్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ది రాములు పిలుపు...**

తంగళపల్లి, ప్రభాతవార్త :




తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిల్‌టీయూ తంగళపల్లి కార్యాలయం ముందు మేడే జెండాను సిద్దిరాములు ఎగురవేశారు. ఈ మేరకు తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు, జిల్లా కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి కొండా లక్ష్మణ్ బాపూజీ మార్కండేయ హాల్‌లో మేడే సభ జరిగింది. ఈ సభకు తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ముద్రకోల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిద్దిరాములు పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలని 2023 మే 1న మేడే ఉత్సవాలను ఘనంగా గ్రామ గ్రామాన నిర్వహించారన్నారు. కార్మికవర్గ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాదిమది కార్మికులు గొంతులు ఒక్కటై నిలువెత్తు పోరాటమే మేడే అన్నారు. ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికుల హక్కులకు ప్రాణ త్యాగాలకు నినదించిన మహోజ్వల ఘట్టం మేడే అని అన్నారు. ఎనిమిది గంటల పనిదినం కోసం లక్షలాది మంది కార్మికులు ప్రదర్శన చేస్తుంటే ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ఆ కార్మికులపై కాల్పులు జరపడంతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైందని ఆ పోరాటంలో పుట్టిందే ఎర్ర జెండా అన్నారు. నేడు మోడీ పాలనలో గత తొమ్మిది సంవత్సరాల పాలనలో స్వదేశీ విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని, ఎనిమిది గంటల పనిదినాన్ని 12 గంటల పని దినానికి పొడగించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పనిభారం పెంచేందుకు యూనియన్లు పెట్టుకునే హక్కులను నిరాకరిస్తూ ఉన్నారు. కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాల్సిన అంటి చట్టాలను ఇవాళ రద్దు చేస్తూ న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తున్నారన్నారు. ఆనాడు కార్మికుల హక్కుల కోసం ప్రజాస్వామ్య విలువల కోసం పోరాటాలు చేసే హక్కులు సాధించుకున్నారు నేడు వాటిని తుంగలో తొక్కి బిజెపి తన యొక్క పబ్బం గడుపుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి నాయకులు సయ్యద్, రాష్ట్ర నాయకులు వడ్ల సాయికృష్ణ, జిల్లా ముద్రకోళ ఆంజనేయులు, తెలంగాణ బహుళజన బీడీ టేకేదారు బిఎల్‌టియు యూనియన్ జిల్లా అధ్యక్షులు గుడ్ల రాజు, తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం కార్మికులు మంజుల, రజిత, లత, లావణ్య, నవ్య, కృష్ణ, రాజు, సిద్దిరాములు, ప్రసాద్, ప్రభు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ గ్రామపంచాయతీ అవినీతిపై ఆగ్రహం

**- కార్యాలయం ఎదుట సాక్షాలతో ప్రదర్శన**

గంభీరావుపేట, ప్రభాతవార్త :

జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా పేరొందని గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న అవినీతిపై మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ హమీద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీలో జరుగుతున్న అవినీతిపై సాక్షాలతో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ ద్వారా పొందే జనన మరణ ధృవీకరణ పత్రాలు మొదలుకొని గృహ నిర్మాణం ఇంటిపేరు మార్పిడి కళ్యాణలక్ష్మి తదితర ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి పంచాయతీలో పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలోని చేరాల పవన్‌గౌడ్ గృహ నిర్మాణ అనుమతులకై పంచాయతీ కార్యదర్శి మజీద్ బిల్ కలెక్టర్ శ్రీహరిలు 50 వేలు డిమాండ్ చేశారని మండిపడ్డారు. కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ శిరీష పెన్షన్ ఇప్పిస్తానని వృద్దురాలు అయినా చిన్న మైసన్న గారి లక్ష్మి దగ్గర 5 వేలు తీసుకున్నారని తెలిపారు. పంచాయతీ సిబ్బంది అడ్డూ అదుపు లేకుండా సామాన్య ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తూ ఎవద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని దీనికి పాలకవర్గం అడ్డుకట్ట వేయాలని కోరారు. పంచాయతీలో జరుగుతున్న అవినీతిపై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడబోయిన ప్రభాకర్, జంగం రాజు, బాధితుడు చేరాల పవన్‌గౌడ్‌లు ఉన్నారు.






## కార్యదర్శులను రెగ్యులరైజర్ చేయాలి

**-బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు**

కోనరావుపేట, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం సానుకులంగా పరిష్కరించి, వారిని వెంటనే రెగ్యులరైజర్ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు అన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న శాంతియుత నిరవధిక సమ్మెకు ఏడోవ రోజుకు చేరడంతో బీజేపీ నాయకులు సమ్మెలో పాల్గొని, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రభుత్వం వారితో చేయించుకోవాల్సిన పనులన్నీ చేయించుకోని, వారి న్యాయమైనా డిమాండ్‌ను నేరవేర్చమంటే, స్పందించకపోవడం సరికాదన్నారు. కార్యదర్శుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు బీజేపీ పార్టీ వారి పక్షాన పోరాటం సాగిస్తుందన్నారు. కార్యదర్శులు పల్లెల్లో అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు నిత్యం ఆయా పనుల కోసం అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కార్యదర్శులను రెగ్యులరైజర్ చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వం పై బీజేపీ పార్టీ ఆందోళనలు ఉధృతం చేస్తుందన్నారు. ఈ సంఘీభావంలో బీజేపీ నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, బీజేపీ నాయకులు, కార్యదర్శులు ఉన్నారు.

## వృత్తి నిర్వహణలో గాయపడిన అంగవైకల్యం చెందిన గీత కార్మికులకు భీమా అందించలి

**-గోపా జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గౌడ వృత్తి నిర్వహణలో గాయపడిన అంగవైకల్యం చెందిన గీత కార్మికులకు భీమా వర్తింప చేసేలా అమలు చేయాలని గోపా జిల్ల అధ్యక్షుడు అమరేందర్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో గోపా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కల్లు గీత కార్మికులకు 5లక్షల ప్రమాద భీమా ఇవ్వలని సిఎం కేసిఆర్ అధికారులను అదేశించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు . రాష్ట్రంలో గీత కార్మికుల వృత్తి నిర్వహణలో కాలు చేతు విరిగిన అంగవైకాల్యం చెంది వృత్తికి దూరంగా ఉంటు కుటుంబాలకు భీమా వర్తింప చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దళితబందు లాంటి పథకం గౌడ సంక్షేమ బంద్ ఇచ్చి గీత కార్మికులను అదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి లక్ష్మినారయణ, కోశాధికారి బాలాగౌడ్, దేవయ్య, పులి రాజు, బుర్ర శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, అకుల శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక టెక్నాలజీ సాయంతో సెల్‌ఫోన్ రికవరీ

తంగళపల్లి, ప్రభాతవార్త :

అత్యాధునిక టెక్నాలజీ సీఈఐఆర్ సాయంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి బాధితునికి అప్పగించినట్లు తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. వేములవాడకి చెందిన నాగుల దేవేందర్ అనే వ్యక్తి ఏప్రిల్ 15, 2023న తంగళపల్లిలోని తాడూర్ ఎక్స్ రోడ్డు దగ్గరలో తన బైక్ నుండి పడిపోవడంతో మొబైల్ పోయింది. సదరు వ్యక్తి సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో నూతన టెక్నాలజీ సిఈఐఆర్‌ని ఉపయోగించి మొబైల్ సిరిసిల్లలో ఉందని గుర్తించి తంగళపల్లి పోలీసులు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన కోరుకంటి చందర్

- రామగుండంలో పెరుగుతున్న కారు జోరు
- కెటిఆర్ బహిరంగ సభతో హల్ చల్ కానున్న బిఆర్ఎస్ రాజకీయం
- మైలేజీ పెరగాలని అడుగులు వేస్తున్న చందర్





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో అధికార టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తనదైన శైలిలో కారు స్పీడ్ పెంచుతున్నారు. ఎన్నికల సమయం రోజు రోజుకు దగ్గర పడుతున్న కొద్ది ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయడానికి ప్రత్యేక వ్యూహ్యాత్మకంగా ముందుకు పోతున్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు దగ్గరగా ఉన్నప్పటికీ ఆయనతో ప్రజలకు హామీలు తప్పవ ఎవ్వరికి కూడా పెద్దగా చెప్పుకత పనులు కాలేదన్న వాధనలే ఎక్కువగా వస్తున్నాయి. ప్రజలలో వస్తున్న ఈవాధనలను మరిపించాలని ఎమ్మెల్యే చందర్ శత విధాల ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో రామ్గఉండం నియోజక వర్గంలో కేవలం చెప్పుకోవడానికి ఒక మెడికల్ కాలేజీ తప్ప మరొకటి కనిపించడం లేదు. అది కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ సింగరేణి సంస్థ నుంచి 500 కోట్ల రూపాయలు కేటాయించడం, ఇక్కడ అదొక పెద్ద విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ప్రభుత్వపరంగా ఎలాంటి ఆర్థిక పరమైన నిధులు కేటాయించకపోవడం గమనార్హం. అందుకే ఎమ్మెల్యే చాలా దూరదృష్టితో ఆలోచనలు చేసి ఈ నెల రెండు నెలల నుంచరి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఎక్కువ సమయం కేటాయించిన రామగుండం నియోజక వర్గంలో ఒక రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను కాక పడుతున్నట్లు కనిపిస్తుంది. అలాగే మహిళా పోలీస్ స్టేషన్ కేటాయించాలని సంబంధిత మంత్రిని కలవడంతోపాటు ఎల్లంపల్లి భూనిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లాంటి సమైస్యలను పరిష్కరించడానికి సంబంధించిన మంత్రులను వరుసగా కలవడం ఆయన రాజకీయ భవిష్యత్‌తో ఆలోచనలు చేసి ఆచి తూచి వేస్తున్న అడుగులను గమనించవచ్చు. అలాగే ఈ ప్రాంతంలో ఒక సబ్ ట్రెజరీ కార్యాలయం లాంటి సమస్యలను పరిష్కరించడానికి కొస మెరుపు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం భవనాన్ని ప్రారంభించడానికి చొరవ తీసుకొని రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను ఈ నెల 8న గోదావరిఖనికి ప్రారంభానికి మంత్రి పర్యటన ఖరారు చేశారు. అలాగే ఈ ప్రారంభోత్సవం రోజున గోదావరిఖని సింగరేణి స్టేడియం గ్రౌండ్‌లో కెటిఆర్ పాల్గొనడానికి ఒక గొప్ప బహిరంగ సభను కూడా ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే చందర్ ఆ బహిరంగ సభ విజయవంతం చేయడానికి ఇక్కడికి జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ భాను ప్రసాద రావు, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ లాంటి పెద్దపల్లి నాయకత్వం ఈ రెండు మూడు రోజులలో రంగంలోకి దిగేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కెటిఆర్ బహిరంగ సభ తేదీ ఖరారు అయిన మరుక్షణం నుంచే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి, కార్యకర్తలను సమీకరించడం, పార్టీ ముఖ్య నాయకులతో మంతనాలు జరుపుతూ కెటిఆర్ బహిరంగ సభను నూటికి నూరు శాతం విజయవంతం చేయడానికి ఆయన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే జవహార్ నగర్ ఏరియాలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ చుట్టూ పెద్ద పెద్ద హోర్డింగ్‌లు, భారీ కటౌట్‌లు పెట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేడియం పూర్తి స్థాయిలో మనుషులను ముఖ్యంగా మహిళలను భారీ సంఖ్యలో తరలించాలని ఎమ్మెల్యే చందర్ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. ఈ బహిరంగ సభను వంద శాఇతం సక్సెస్ చేసి తన అభిమాన నేత కెటిఆర్ నుంచి వంద మార్కులు సాధించాలన్న నిర్ణయంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఈ అవకాశాన్ని నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలని కూడా చందర్ ముందుకు సాగుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

- పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - ఎకరానికి 30వేలు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జమ్మికుంట మండల పార్టీ కార్యాలయంంలో మీడియాతో మాట్లాడుతూ.... ఆకాల వర్షాలతో పంట నష్టం జరగడంతో పాటు చేతికి వచ్చిన పంట సకాలంలో కొనుగోళ్ళు లేక వర్షాలకు ధాన్యం తడిసిపోయిందన్నారు. రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా తక్షణమే పంట నష్టాలను క్షేత్రస్థాయిలో సర్వే చేసి ఎకరానికి కనీసం 30వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పూర్తిస్థాయి కొనుగోళ్ళు కేంద్రాలు ప్రారంభించి, వెను వెంటనే కొనుగోళ్ళు చేసి తూకాలు వేసి వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. ఇప్పటికే 20 రోజులుగా ధాన్యాన్ని కుప్పలుగా పోసుకుని రైతులు కొనుగోలు కోసం వేచి చూస్తున్నారన్నారు. కోనుగోలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షానికి ధాన్యం తడిసిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే వహించాలన్నారు. రంగు మారిన మొలకెత్తిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆత్మహత్యయత్నానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించాలని, టార్పాలిన్లు, సుతిలి, గన్ని సంచులు, టెంట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఇంకా పరదాలు అందలేదని, సిఎం మార్చిలో ప్రకటించిన ఎకరాకు పదివేల రూపాయల పరిహారం ఇంత వరకు అందలేదని, హమాలీ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. యుద్ద ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్ళు జరిపి కాంటాలు వేసి నేరుగా రైతు అకౌంట్‌లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటి సభ్యులు కొప్పుల శంకర్, చెల్పూరి రాములు, జక్కుల రమేష్ యాదవ్, తిప్పరపోయిన శ్రీకాంత్, దండిగారి సతీష్, రాజ కుమారి, శ్రీకాంత్, సమ్మయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని, శారీరక దారుఢ్యం ఎదుగుదలకు తోడ్పడుతాయని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ 2 వారి ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరానికి జిఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నిష్ణాతులైన శిక్షకులచే ఫుట్ బాల్, వాలీబాల్, బాస్కట్ బాల్ క్రీడలలో 25 రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పరిసర ప్రభావిత గ్రామాల పిల్లలు ఈ వేసవి క్రీడా శిక్షణ ఆశిబిరాన్నిసద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి



జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, స్పోర్ట్స్ ఆనరబుల్ సెక్రటరీ, డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సమన్వయకర్త బెక్కం రవి, క్రీడాకారులు, పిల్లలు తదితరులున్నారు.

# బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశం కోసం డ్రా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కోసం డ్రా తీయడం జరిగిందని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి జిల్లాలో వచ్చిన దరఖాస్తుల నుంచి డ్రా తీసి విద్యార్థులను ఎంపిక చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి గాను బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి జిల్లాకు సంబంధించి అర్హత గల షెడ్యూల్డ్ కులాల బాల, బాలికల కొరకు రెండు సీట్లు అందుబాటులో ఉండగా, ప్రవేశం కోసం దరఖాస్తు కోరగా, మొత్తం 14 దరఖాస్తులు వచ్చాయని, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల, పిల్లల సమక్షంలో లాటరీ పద్ధతిన మంథని మండలం పుటపట పాక గ్రామానికి చెందిన గడ్డం గౌతం నంద, ధర్మారం మండలం కన్నంపల్లి గ్రామానికి చెందిన రెడపాక హన్విత శ్రీలు పేర్లు డ్రా తీసి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అలాఏగ రామగుండం మండలం గోదావరిఖనికి చెందిన జూపాక సాయయి అర్చిత్, సుల్తానా బాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన గుండేటి నయన్ ఇద్దరి పేర్లను తీసి వెయిటింగ్ లిస్ట్‌లో పెట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమ ంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎన్.మధుసూదన్ శర్మ, మైనారిటీ సంక్షేమాధికారి మిరాజ్ మహమ్మద్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి ఎం.విజయపాల్ రెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.



# ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ

- క్రీడాకారులకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం క్రీడలను పెంపొందించడానికి క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణతో ప్రోత్సహిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.బాస్కెట్ బాల్ స్పెషల్ క్యాంప్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణ స్వామి వివేకానంద మినీ స్టేడియంలో బాస్కెట్ బాల్ స్పెషల్ క్యాంప్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారుల కోసం ప్రజల కోసం పట్టణంలో ఒక్కో జిమ్ రూ.14 లక్షలతో పట్టణ నలువైపులా ఏర్పాటు చేయడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట సిఎం కెసిఆర్ వేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో గ్రామాల్లో,పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు,మొట్టమొదటగా దాతల సహకారంతో అంతర్గాంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు టివి సూర్యం,డా.వోరా సుజిత్, డా.అమిత్,సీనియర్ నాయకులు,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్‌పల్లి సుధాకర్, కేంద్ర విద్యాలయం ఓసిడి రాము,వశిష్ట ఇన్ యాజమాన్యం శ్రీధర్‌రావు, డిసిబి బ్యాంక్ మేనేజర్ రాజేశం,కోచ్‌లు శ్రీరామ్,విజ్ఞాన్, సామంత్, జంగిలి శశి,క్రీడాకారులు,విద్యార్థి విభాగం యంఎ అరిఫ్, తదితరులు పాల్గొన్నారు.



# సిఎం కేసీఆర్ హామీలు ప్రకటనలకే పరిమితం

- రైతులను మోసం చేస్తున్న సిఎం కేసీఆర్
- అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**సారంగాపూర్,ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ ప్రమాద భీమా కల్పిస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,రైతులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం సారంగాపూర్ మండల కేంద్రంలో గురువారం మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ధాన్యం తడిసిన రంగు మారిన కొనుగోలు చేస్తామన్న ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ కేవలం ప్రకటనలకే పరిమితం అవుతోందని,క్షేత్రస్థాయిలో ఆదేశాలు జారీ కావడం లేదని విమర్శించారు.సంచికి రెండు కిలోల కోత,అన్‌లోడింగ్ సమస్య ఇప్పటినుంచే ఆరంభమైందన్నారు.ధాన్యం బస్తాలతో లారీలు రైస్ మిల్లుల వద్ద క్యూ కడుతున్నాయని,ధాన్యం తడిసినా,రంగు మారినా ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ధాన్యం సేకరిస్తామన్న తర్వాత కూడా అదనపు తూకం సమస్య ఎందుకు ఎదురవుతుందని ప్రశ్నించారు.ధాన్యం కొనుగోలు నుండి ధాన్యం తరలించేందుకు నిర్వాకులే రైస్ మిల్లర్లతో ఒప్పందం కుదుర్చుకునే పరిస్థితి ఎదురవుతుందన్నారు.రైస్ మిల్లర్లతో ధాన్యం అన్లోడ్ చేసే ముందు ధర్మకాంట తూకం వేస్తూ ట్రక్ షీట్‌ను పరిగణనలోకి తీసుకుంటూ కోత విధిస్తున్నారు.ధర్మకాంట తూకం,ట్రక్ షీట్ తూకంలో వ్యత్యాసమే రైతుల దోపిడికి నిదర్శనం అన్నారు.ట్రక్‌షీట్ నెపంతో కోత విధిస్తూ రైతులను దోపిడి చేస్తున్న రైస్ మిల్లర్ల దోపిడి నుండి రైతులను రక్షించడం అధికారుల బాధ్యత కాదా అని ప్రశ్నించారు.ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడానికి సంబంధించి



ప్రభుత్వం నుండి ప్రకటనలే తప్ప క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్న దాఖలాలు కనపడడం లేదని అన్నారు.అకాల వర్షాలతో రైతులు నువ్వుల పంట,వరిధాన్యం,మామిడి పంటలు,తీవ్రంగా నష్టపోయాయన్నారు.ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు గీతా భీమా తెరపైకి తీసుకచ్చారన్నారు.గీత కార్మికులు వృత్తిలో మరణిస్తే రూ.5 లక్షలు పరిహారం చెల్లించే విధానం ప్రస్తుతం అమల్లో ఉందని,సకాలంలో గీతా కార్మికులకు పరిహారం చెల్లించలేక ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు గీత కార్మికులకు గీత భీమా అంటూ తెరపైకి తీసుకువచ్చారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు.రైతుభీమాతో గీతాభీమాను పోల్చడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.59 ఏళ్లలోపు రైతులు ఏ రకంగా మృతి చెందినా 5 లక్షల పరిహారం చెల్లించే విధానం అమల్లో ఉందన్నారు.రైతుభీమా మాదిరిగా గీతా కార్మికులకు గీతాభీమా అందిస్తామని సిఎం కెసిఆర్ ప్రగల్భాలు పలకడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీర్‌పూర్ మండల ఎంపిపి మసర్తి రమేష్, కొండ్ర రాంచంద్రారెడ్డి,ఉరుమల్ల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఎన్.గంగాధర్, సత్యనారాయణరెడ్డి,ఆకుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఠాణా దివస్





- ప్రజల వద్ద నుండి స్వయంగా వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ
- 112 ఫిర్యాదులు స్వీకరణ

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** గ్రామస్థాయిలో నెలకొన్న శాంతిభద్రత సమస్యలు, ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ఠాణా దివస్ ప్రతినెల మొదటి మంగళవారం రోజున ఒక పోలీస్ స్టేషనల్లో నిర్వహిస్తున్నామని అందులో భాగంగా గురువారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి 112 ఆర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా వెళ్ళడానికి ఠాణా దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ ప్రోగ్రాములు నిర్వహిస్తూ ప్రజలతో మమేకం అవుతూ గ్రామాల్లో శాంతి భద్రతను పరిరక్షణకై కృషిచేస్తున్నామని అన్నారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించడం జరిగిందని, తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కుటుంబ సంబంధిత సమస్యలు షీ టీమ్, సఖి సెంటర్ వారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. భూ సమస్యలలో క్రిమినల్ సమస్య ఉంటే వాటిలో సంబంధించిన అధికారులకు ఆదేశాలిచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ భూములను ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. సివిల్ సమస్యలకు లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తామన్నారు. ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు మేము పరిష్కరిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై మాకు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసుశాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుశాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, వివిధ కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయడం జరుగుతుందని, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చన్నారు. యువత అసాంఘీక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటుపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గంజాయికి అలవాటుపడి మానేయలేని పరిస్థితుల్లో ఉన్నవారిని మా దగ్గరికి తీసుకువస్తే సైకాలజిస్టుతో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. గంజాయి నిర్మూలనకు పోలీసుశాఖ కృషిచేస్తుందన్నారు. జిల్లా ఎస్పీ స్వయంగా తమ దగ్గరకి వచ్చి ఓపికతో తమ ఫిర్యాదులు స్వీకరించడం ద్వారా సంతోషంగా ఉందని ఆర్జీదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ విశ్వప్రసాద్, సిఐ మొగిలి, ఎస్ఐ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తి ప్రభాకర్‌గౌడ్‌ను సన్మానించిన బండి సంజయ్

**మానకొండూర్, ప్రభాతవార్త :** సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడిగా కత్తి ప్రభాకర్‌గౌడ్ నూతనంగా నియమితులైన సందర్భంగా బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ కత్తి ప్రభాకర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, సొల్లు అజయ్‌వర్మ, ముత్యాల జగన్‌రెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి, నాగుల సంతోష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.







## తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి

# ఎన్‌క్వాస్ సర్టిఫికేట్

-మంత్రి కేటిఆర్ చొరవతో పిహెచ్‌సిలో అధునాతన పరికరాలతో వైద్య సేవలు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం



**తంగళపల్లి, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ వచ్చింది. ఆ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు గురువారం ధృవపత్రం అందింది. గతంలో జిల్లాలో వేములవాడ, తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ రాగా ఇటీవలే పిఎస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూడా ఎన్‌క్వాస్ గుర్తింపు దక్కింది. జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి మరో నిదర్శనమిది. నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్ఎస్ఆర్సీ) నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను చేరుకొంటే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వస్తుంది. దీనికి మూడేండ్ల వ్యాలిడిటీ ఉంటుంది.

**మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో సర్టిఫికెట్..**

**- జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ అస్యూరేన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ రావడంపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు పీహెచ్‌సి స్థాయి నుంచే నాణ్యమైన వైద్యం అందుతుందని చెప్పడానికి కేంద్రం ఇచ్చిన ఈ గుర్తింపు ఒక నిదర్శనమన్నారు. ఇందుకు కృషిచేసిన వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో మౌళిక వసతులు పెరిగాయని , విలువైన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, ఓపి, ఐపీ, సర్జికల్ ఇలా అన్ని విభాగాల్లో నాణ్యత పెరిగిందన్నారు. ఇటీవలే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫిజియోథెరఫీ సేవలు కూడా అందుబాటులోకి తెచ్చామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేస్తూ డిపివో ఉత్తర్వులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సంగ మధును అవినీతి ఆరోపణలపై జిల్లా పంచాయతీ అధికారి ఎ. రవీందర్ సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రానికి చెందిన చేరాల ప్రవీణ్‌గౌడ్ తన ఇంటికి సంబంధించి ఇంటి నెంబర్ కేటాయించాలని కోరగా దానికి డబ్బులు డిమాండ్ చేశారని రూ.5 వేలు ఫోన్ పే ద్వారా బిల్ కలెక్టర్ సంగ మధుకు పంపినప్పటికీ మరిన్ని డబ్బులు డిమాండ్ చేయడంతో జిల్లా పంచాయతీ అధికారికి వివరాలతో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులోని ప్రాథమిక ఆధారాలను బట్టి బిల్ కలెక్టర్ సంగ మధును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన

**- పంచాయతీ కార్యదర్శులకు బిజెపి నాయకుల మద్దతు**



**చందుర్తి, ప్రభాతవార్త :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవదిక సమ్మె గురువారంతో ఏడవ రోజుకు చేరింది. చందుర్తి మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. నిరసన దీక్షకు బిజెపి పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో సర్పంచ్ ప్రాతినిధ్యం ఎంత ఉందో అంతే స్థాయిలో కార్యదర్శులు కూడా కష్టపడుతున్నారని, కార్యదర్శుళు గత 7 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. పే స్కేల్, క్రమబద్దీకరణతో పాటుగా వారి డిమాండ్లన్నీ పరిష్కరించాలన్నారు. కార్యదర్శులు చేసే నిరసనకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, రాకేష్, మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, పెరుక గంగరాజు, గడికొప్పుల జీవన్, బందెల వెంకటేష్, తిరుపతి నాయక్, వంకాయల కార్తీక్, మెంగని రాజేందర్, ఒరగంటి విజయ్, నేతికుంట బాలరాజు, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వంతెనను పరిశీలించిన అధికారులు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామ రహదారిలోని వంతెనను జిల్లా ఆర్అండ్‌బి మరియు ఇరిగేషన్ అధికారులు గురువారం సాయంత్రం పరిశీలించారు. ప్రతియేటా వర్షాకాలంలో వతెన ఇరుకుగా ఉండి ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రాంత నాయకులు ఇటీవల మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. తదనంతరం జిల్లా ఆర్అండ్‌బి ఎస్ఈ చందర్‌సింగ్‌తో పాటు ఇరిగేషన్ అధికారులు నాయకులతో కలిసి వంతెనను పరిశీలించారు. రెండు శాఖల సమన్వయంతోనే ఇక్కడి సమస్య పరిష్కరించే అవకాశం ఉండే క్రమంలో వారు వంతెనను పర్యవేక్షించారు. పరిశీలించిన వారిలో ఆర్అండ్‌బి ఈఈ శ్యాంసుందర్, డిఈ నాగరాజు, ఏఈ నరేందర్, ఇరిగేషన్ డిఈ నర్సింగ్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డిలు పరిశీలించిన వారిలో ఉన్నారు. పరిశీలన కార్యక్రమంలో అధికారులతో పాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, సముద్రలింగాపూర్ సర్పంచ్ మోతె రాజిరెడ్డి, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, జంగంపల్లి శేఖర్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## చందుర్తి సెస్ ఏఈగా రాకేష్‌రెడ్డి

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి సెస్ ఏఈగా రాకేష్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఏఈగా పనిచేసిన స్రవంతి సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యాలయంలో కమర్షియల్ సెక్షన్ ఏఈగా బదిలీపై వెళ్లారు. స్రవంతి చందుర్తిలో ఏఈగా పనిచేస్తుండగా రాజకీయ ఒత్తిళ్లకు గురి అయినట్లు తెలిసింది. రాజకీయ ఒత్తిళ్లతోనే బదిలీ జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. బోయినపల్లి మండల కేంద్రంలో ఏఈగా పనిచేస్తున్న రాకేష్‌రెడ్డిని చందుర్తికి బదిలీ చేయగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో సెస్ వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. నూతన ఏఈ రాకేష్‌రెడ్డికి సిబ్బంది స్వాగతం పలికారు.

## ధాన్యం కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించాలి

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తిరుపతి**

**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రభుత్వం వరిధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించే పది రోజులవుతున్నా నేటికి కొనుగోళ్లు చేపట్టకపోవడం శోచనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చెలుకల తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ మల్లయ్యకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అసలే రైతులు కష్టాల్లో ఉన్నారని ఇప్పటికైనా వెంటనే ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, తర్రె లింగం, దాసు, అభిలాష్, అక్కెనపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, ధర్నా మల్లేశం, బైర గంగరాం, చంద్రం స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## జిల్లా ఎస్పీని సన్మానించిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రాణా దివస్ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను ఎల్లారెడ్డిపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు, బొప్పాపూర్ గ్రామ సర్పంచి కొండాపురం బాల్‌రెడ్డి ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రాణా దివస్‌కు వచ్చిన బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్నపేట సర్పంచ్ ముక్క శంకర్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

**- నిరవదిక సమ్మెకు మద్దతు పలికిన తుల ఉమ**



**వేములవాడ, ప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవదిక సమ్మెకు మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా తుల ఉమ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబెషనరీ కాలం పూర్తి చేసుకున్న రెగ్యూలర్ చేయకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవో విడుదల చేయాలన్నారు. గడిచిన నాలుగు ఏళ్ల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, జిఓపిఎస్‌లను కూడా రెగ్యూలర్ చేయాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం రాజయ్య కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు అన్ని విధాల సహకరిస్తామని పిల్లల చదువులపై కూడా తాము అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మి రాజం, జిల్లా ప్రధాన కార్యదర్శి పూడూరు శోభన్, జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి గుడిసె రవి, మల్యాల మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాజీ ఎంపిటిసి బెజ్జంకి, చిన్న దుర్గయ్య పాల్గొన్నారు.

## పోతారంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షులు వెలిమా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి ద్వారా మాదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మాచారి, నాయకులు రాజిరెడ్డి, నరసింహా రెడ్డి, స్వామి రెడ్డి, నారాయణ, వీరమల్లు, అనిల్, లక్ష్మణ్, అంజి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలో ఈనెల 1న మల్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ ఒరగంటి వేదశ్రీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా సంఘటన విషయాన్ని తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం సిరిసిల్ల పట్టణానికి వెళ్ళి మృతి చెందిన వేద శ్రీ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.



# మంథని అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను తొలగించటానికి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. గురువారం ఫ్రెండ్స్ క్లబ్‌లో విద్యార్థి యువత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిని ఇంతకాలం పాలించిన ఇక్కడ ఒక మంచి ఆసుపత్రిని ఏర్పాటు చేయలేకపోయారని అదేవిధంగా నిరుద్యోగ సమస్యలను పారద్రోలటానికి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ ప్రాంతం నుండి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు అయినను ఈ ప్రాంత తలరాత మారలేదన్నారు. మంథని పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. అభివృద్ధి పేరుతో బొక్కలవాగులో కోట్లాది రూపాయలను ఖర్చుచేశారని అదేవిధంగా మంథని ప్రాంతంలో కాళేశ్వరం ప్రాజెక్టుఉన్నను ఈ ప్రాంతానికి ఏలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా వేలాది ఎకరాలు నీటమునిగిపోతున్నాయని ఆయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతుల కష్టాలను తొలగించాలన్నారు. మంథని ప్రాంతంలో నాయకులు ఒకరినొకరు తిట్టుకుంటున్నారని అభివృద్ధి గురించి పట్టించుకోవటం లేదన్నారు. అమెరికాలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలేసి మంథని ప్రాంత అభివృద్ధి కోసం వచ్చానని డబ్బులు సంపాదించాలనే కోరిక తనకు లేదన్నారు. మంథనిలో పీజీ కళాశాల, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అధ్యక్షతన జరిగిన ఈ ముఖాముఖి కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, బూడిద తిరుపతి, పోతరవేన క్రాంతికుమార్, రాపర్తి సంతోష్, ఎడ్ల సాగర్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



శ్రమశక్తి అవార్డులు అందుకున్న ఓసిపి 5 కార్మికులు, ఐఎన్‌టియుసి ఆపరేటర్లు టిబిజికెఎస్ నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్, పోలాడి శ్రీనివాస రావును సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ, ఓసిపి 5 ప్రాజెక్ట్ వద్ద గురువారం ఘనంగా సన్మానించారు. టిబిజికెఎస్ ఓసిపి 5 ఫిట్ సెక్రటరీ నేరెళ్ల సదయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మెనేజర్ అనిల్ గబాలే ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు జనగామ శ్రీనివాస్ గౌడ్, పోలాడి శ్రీనివాస రావుకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మెనేజర్ రాములు, సేఫ్టీ ఆఫీసర్ పొనగోటి శ్రీనివాస రావు, అసిస్టెంట్ మెనేజర్ రవి, ఓవర్‌మెన్ మల్లం తిరుపతి, జనరల్ షిఫ్ట్ ఓవర్ మెన్ సమ్మయ్య, అధికారులు, నాయకులు జాహిద్ పాషా, మంద రమేష్, కుశనపల్లి శంకర్, ఉదయ భాను, లంబు రవీందర్ రెడ్డి, ఏలేశ్వరం సత్యనారాయణ, దేవేంద్ర చారి, ఖాజా, ఖాజీం, సమ్మిరెడ్డి, అశోక్, నాగుల శంకర్, దశరథం, కె.తిరుపతి, జంపయ్య, రేణిగుంట్ల తిరుపతి, కనుకుంట్ల శంకర్, గోపి, నూతి రాజ్‌కుమార్, సైపుల్లా ఖాన్, పందిళ్ల శ్రీనివాస్, బద్రి శంకర్, చంద్రశేఖర్, కిషన్ రెడ్డి, నామిని శ్రీనివాస్ తదితరులున్నారు.

## పదవి విరమణ పొందిన అధికారికి సన్మానం

రామగిరి - ప్రభాతవార్త



రామగుండం 3 ఏపిఏ ఏరియాలో పర్యావరణ అధికారిగా విధులు నిర్వహించి పదవివిరమణ పొందిన ఎండి షఫీని గురువారం ఆర్జీ3 ఏపిఏ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్జీ3 జిఎం వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ సింగరేణిలో వివిధ పదవుల్లో దాదాపు 36సంవత్సరాల పాటు క్రమశిక్షణతో విదులు నిర్వహించి అందరి మన్ననలను అందుకున్న షఫీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏపిఏ ఎస్‌ఓటు జిఎం వైద్య, అధికారుల సంఘం అధ్యక్షుడు నరేందర్, రఘుపతి, నాగేశ్వర్‌రావు శ్రీనివాస్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో కంటివెలుగు కేంద్రం ప్రారంభం

రామగిరి - ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎంపిపి ఆరెల్లి దేవక్క, జడ్పీటీసీ శారద, సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటివెలుగు వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటిఅద్దాలను అందించటం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీవరకు నిర్వహించే కంటివెలుగు శిబిరాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రదీప్, ఎంఎల్‌హెచ్‌పి దీరజ, ఎంపిటిసి కొట్టె సందీప్, ఉపసర్పంచ్ వేము కనుకయ్య, వార్డు సభ్యులు బిరుదు భాగ్యలక్ష్మి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తాం

మంథని - ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని దీనిలో భాగంగా మరోసారి మంథనిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయానికి పార్టీ పటిష్టతకు కృషిచేస్తామని బిఆర్ఎస్ నాయకులు బెల్లం కొండ నర్సింగరావు, సింగరేణి రిటైర్డు ఆఫీసర్ కొమ్మిడి భూంరెడ్డి అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథనిలో మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేయటానికి తాము క్రియాశీలక రాజకీయాల్లోకి రావటం జరిగిందన్నారు. దేశంలో కెసిఆర్‌ను ప్రధానిగా, రాష్ట్రంలో కెటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలుభావిస్తున్నారని వారు అన్నారు. ఇక నుండి మంథని నియోజకవర్గం ప్రజలతో మమేకమై బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు. తమకు మంథని ప్రాంత ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీపట్ల కొంత దుష్ప్రచారం జరుగుతుందని దానిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి మల్యాల రాంచెందర్‌గౌడ్, పొన్నం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తానిపర్తి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని నారాయణపూర్ ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు తండ్రి ఎర్రవెల్లి తిరుపతి రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి వేణుగోపాల రావు, గ్రామ సర్పంచ్ మూల సరోజన హరీష్, బొంతకుంటపల్లి మాజీ సర్పంచ్ జూపల్లి రాజేశ్వర్ రావు, పెరకపల్లి ఎంపిటిసి ఫకీర్ యాదవ్, నాయకులు పొన్నం పరుశరాములు గౌడ్, సతీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్త చర్యలతో అగ్ని ప్రమాదాల నివారణ

- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉంటూ అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ఐటిఐ కళాశాల ఎదురుగా గల రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్‌లో తనిఖీలు నిర్వహించి, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒక వేళ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై, అలాగే ఫైర్ సేఫ్టీ యంత్రాలను వినియోగించే అగ్ని ప్రమాదాలను ఎలా నియంత్రించాలో అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ప్రధాన అగ్ని మాపకుడు పి.మహేందర్ రెడ్డి, సిబ్బంది పి.చంద్రయ్య, కె.శ్రీనివాస్, పి.మనోహర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షున్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

- మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడిన మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతున్న కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ తన వెంట హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ రావి సుమన్‌తో మాట్లాడి బొంతల రాజేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వైద్యులను కోరారు.

# వెంకన్నను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తెలంగాణ సిఎం కేసీఆర్ కాబోయే రోజుల్లో ప్రధానమంత్రి అయి దేశ ప్రజలకు సేవ చేయాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏడుకొండల వెంకన్న ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిన్న రాష్ట్రాల అభివృద్ధికి నిలయాలు అన్న నినాదంతో కేసీఆర్ జై తెలంగాణ నినాదాలతో బయలుదేరి ఉన్నో ఉద్యమాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు కేసీఆర్ నియంతృత్వంలో దేశమే తెలంగాణ వైపు చూసేలా ఎన్నో అభివృద్ధి పథకాలతో ముందుకెళ్లడమే కాకుండా దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి నూతన సచివాలయానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం దేశంలోనే ఏ ప్రధాన మంత్రి, సిఎం ఆలోచన చేయని విధంగా దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు లాంటి పథకాలు పెట్టిన తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి ఇంకా ఉన్నత పదవులతో పేద ప్రజలకు మరింత



సేవలందించాలని ఆ తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావుతో పాటు తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, అరుణ్, బిఆర్ఎస్ నాయకులు విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**- డాక్టర్ మమత**

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
మండల పరిషత్ కార్యాలయంలో సిపిఆర్(కార్డియో పల్మనరీ రీససిటేషన్) పై అధికారులకు, ప్రజాప్రతి నిధులకు, పోలీస్ సిబ్బందికి, వైద్యసిబ్బందికి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మమత ఆధ్వర్యంలో సిపిఆర్ చేసే విధానాన్ని చేసి చూపించారు. ఈ సందర్భంగా డాక్టర్ మమత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారిన ఆహార అలవాట్లు, జీవన విధానంలో అనేక మార్పులు, చోటు చేసుకోవడంతో వయసుతో సంబంధం లేకుండా చిన్నా పెద్ద తేడా లేకుండా గుండె పోటుతో ఉన్నట్టుండి కుప్పకూలి పోతున్నారన్నారు. అలాంటి సమయంలో వారిని కాపాడేందుకు ఒకే ఒక్క పరిష్కారం సీపీఆర్(కార్డియో పల్మనరీ రీససిటేషన్) ఎంతో ప్రయోజనకరం అని, ఈ పద్ధతిని అనుసరించి గుండెలయను సాధారణ స్థాయికి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఛాతి మధ్య భాగంపై చేతులతో ఒత్తిడి పెంచి కృత్రిమ శ్వాస అందించడం ద్వారా ప్రాణం పోసే అవకాశం ఉండడంతో ఈ విధానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సిపిఆర్‌పై అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంది అన్నారు. సిపిఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్‌చారి, డాక్టర్లు మహేం దర్, మమత, హెచ్ఈవో శ్రీనివాస్, వినిత్, సిబ్బంది న్నారు.

# కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు**

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు మే డే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన వెయ్యి రూపాయల జీతం పెంపుపై నిరసిస్తూ గురువారం కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు, సిఐటియు నాయకులు నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో రామ్మోహనచారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మేడే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించడం పట్ల గ్రామ పంచాయతీ కార్మికకులం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలని పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య, ప్రధాన కార్యదర్శి దొడ్డ రాజబాబు, కోశాధికారి గౌసిద్దీన్, సంపత్, రాజేశం, రాజయ్య, మహేష్, తదితరులున్నారు.

# తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ అధ్యక్షతన కరీంనగర్ జిల్లా కేంద్రంలో గురువారం టిఎన్‌జీవో కార్యాలయ సమావేశ మందిరంలో కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ హాజరయ్యారు. వారి సమక్షంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కరీంనగర్ నూతన జిల్లా కమిటీ ఎన్నికను ప్రకటించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా మైలారం ప్రేమ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోండ్ర విజయ శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మర్రి రవి కుమార్, జిల్లా కోశాధికారిగా రాపాక శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు పొత్తూరి జయేందర్, మెరుగు వినోద్ కుమార్,



టేకుల సాగర్, నమిల్లా రాజేశ్వర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శులుగా కీర్తి శ్రీకాంత్, సొడ మల్ల యెహాన్, సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా బొట్ల సదానందం, స్వామి, గునుకొండ సుధాకర్, కొమ్ము గణేష్, జక్కన్నపల్లి గణేష్, రాసమల్ల రాజేందర్, సుమంత్, మారుతి, రామగిరి విష్ణుమూర్తి, దావ ఒదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టు ప్రధాన యూనియన్లు ఉన్నప్పటికీ దళిత, గిరిజన జర్నలిస్టుల సమస్యలు పట్టించుకోకపోవడం, పత్రికలు, టివి ఛానల్ జర్నలిస్టులను దోపిడీకి గురి చేయడం వల్ల దళిత గిరిజన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఏర్పడిందని తెలిపారు. ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో దళిత గిరిజన జర్నలిస్టుల హక్కులు సాధించేందుకు సమస్యలను పరిష్కరించేందుకు ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు రెండో విడతలో దళిత బంధు పథకం వర్తింపజేయాలని, ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఈ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా కమిటీ భవిష్యత్‌లో మరింత విస్తరించి, దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యల కోసం పోరాటం చేయాలని తెలిపారు.

## అంబారిపేట డిసిఎమ్ఎస్ సెంటర్‌లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు



**ఎండపల్లి, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారీపేట డిసిఎంఎస్ సెంటర్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాల దిగుమతి, ఆలస్యంపై రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు వెల్గటూర్, ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ రావడం జరిగింది. డిసిఎంఎస్ ఇంచార్జ్ ఒజ్జల శ్రీనివాస్‌ను వివరణ అడగగా ధాన్యం దిగుమతి త్వరగా కావడం లేదని అక్కడి మహిళా రైతులు చెప్పడంతో వెంటనే మార్కెట్ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ పారాబాయిల్డ్ మిల్లర్లతో ఫోన్లో సంప్రదింపులు జరుపగా, వెల్గటూర్, ఎండపల్లి మండలాల చుట్టుప్రక్కల గ్రామాల, ధాన్యం బస్తాల దిగుమతి త్వరగా చేసుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మితిరుపతి, ఎంపిటిసి జాడి సుజాతరాజేశం, గ్రామ రైతులు ఎలుక శంకరయ్య, జువ్వ లక్ష్మణ్, బోరకుంట కనకయ్య అల్లం లచ్చయ్య పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బుగ్గారం, ప్రభాతవార్త :**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో చిన్నపూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, బుగ్గారం మండల ఎంపిపి బాధినేని రాజమణిరాజేంధర్, జెడ్పిటిసి బాదినేని రాజేంధర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్ ఎ క్వింటాలుకు రూ. 2060/- సాధారణ రకం రూ. 2040/- పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, దాసరి లచ్చయ్య, దమ్మ నర్సింగం, గుంపుల రమేష్, బుగ్గారం మండల డిప్యూటీ తహశీల్దార్ పరుకుషం శ్రీకాంత్, ఏఈవోలు అక్షయ్‌కుమార్, ప్యాక్స్ సిఈవో అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

## నేడు మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రం శుక్రవారం ప్రారంభం అవుతుందని మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి తెలిపారు. రైతుకు మద్దతు ధర కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావుకు, రాష్ట్ర పురపాలక ఐటి శాఖమంత్రి కెటి రామరావుకు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లివినోద్‌కుమార్, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. రైతులు తమ దాన్యాన్ని దళారులకు అమ్మవద్దని ప్రభుత్వం కల్పించిన వసతులను వినియోగించుకుని మద్దతు ధర పొందాలని వారు సూచించారు.

## వైభవంగా కుంకుమార్చన

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం మహిళలు పెద్ద సంఖ్యలో హజరై కుంకుమార్చన చేశారు.

# కొనసాగుతున్న సీపీఐ ప్రజాపోరు యాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కాసిపేట మండలం కోమటిసెను గ్రామంలో ప్రజాపోరు యాత్రను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రజాపోరు యాత్రకు నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 15వ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజాపోరు యాత్ర, దళసభ్యులు దాగం మల్లేష్, దాడి గట్టయ్య, జాడి పోశం, గొనే సత్యం, దాగం రాయలింగు, వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజాపోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న, సింగరేణి ప్రవైటీకరణ చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలి పేదలకు డుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈ ప్రాంతంలో నిరుదో ్యగ సమస్యను తొలగించటానికి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. గురువారం ఫ్రెండ్స్‌క్లబ్‌లో విద్యార్థి యువత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిని ఇంతకాలం పాలించిన ఇక్కడ ఒక మంచి ఆసుపత్రిని ఏర్పాటు చేయలేకపోయారని అదేవిధంగా నిరుద్యోగ సమస్యలను పారద్రోలటానికి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ ప్రాంతం నుండి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు అయినను ఈ ప్రాంత తలరాత మారలేదన్నారు. మంథని పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. అభివృద్ధి పేరుతో బొక్కలవాగులో కోట్లాది రూపాయలను ఖర్చుచేశారని అదేవిధంగా మంథని ప్రాంతంలో కాళేశ్వరం ప్రాజెక్టుఉన్నను ఈ ప్రాంతానికి ఏలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా వేలాది ఎకరాలు నీటమునిగిపోతున్నాయని ఆయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతుల కష్టాలను తొలగించాలన్నారు. మంథని ప్రాంతంలో నాయకులు ఒకరినోకరు తిట్టుకుంటున్నారని అభివృద్ధి గురించి పట్టించుకోవటం లేదన్నారు. ఆమెరికాలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలేసి మంథని ప్రాంత అభివృద్ధి కోసం వచ్చానని డబ్బులు సంపాదించాలనే కోరిక తనకు లేదన్నారు. మంథనిలో పీజీ కళాశాల, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్యక్షతన జరిగిన ఈ ముఖాముఖి కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, బూడిద తిరుపతి, పోతరవేక క్రాంతికుమార్, రాపర్తి సంతోష్, ఎడ్ల సాగర్, సూర్య తదితరులు

# మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తాం

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ది చెందుతుందని దీనిలో భాగంగా మరోసారి మంథనిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయానికి పార్టీ పటిష్టతకు కృషిచేస్తామని బిఆర్ఎస్ నాయకులు బెల్లం కొండ నర్సి ంగరావు, సింగరేణి రిటైర్డు ఆఫీసర్ కొమ్మిడి భూంరెడ్డి అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథనిలో మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగువేయటానికి తాము క్రియాశీలక రాజకీయాల్లోకి రావటం జరిగిందన్నారు. దేశంలో కెసిఆర్‌ను ప్రధానిగా, రాష్ట్రంలో కెటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలుభావిస్తున్నారని వారు అన్నారు. ఇక నుండి మంథని నియోజకవర్గం ప్రజలతో మమేకమై బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు. తమకు మంథని ప్రాంత ప్రజలతో సత్స సంబంధాలు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీపట్ల కొంత దుష్ప్రచారం జరుగుతుందని దానిని తిప్పికొట్టాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి మల్యాల



రాంచెందర్‌గౌడ్, పోన్నం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు రూరల్, మే4, ప్రభాతవార్త

వెసవికాలం దృష్ట్య ప్రజలందరు అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్‌రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు మున్సి పల్ పరిధిలోని రామకృష్ణథియెటర్, వెంకటేశ్వరథియెటర్, భారత్ గ్యాస్‌గోదాంను తనిఖీ చేశారు. పలు హాస్పటల్స్‌ను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



500గజాల పైబడి నిర్మాణాలకు ఫైర్‌సెఫ్టి, నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. వెసవిలో ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫైర్‌సెఫ్టి యాక్ట్ ప్రకారం నివాస, నివాసేతర 15మీటర్లు దాటిన అన్ని రకాల భవనాలు ఫైర్‌సెఫ్టి నిబందనలు పాటించాలన్నారు. ఈ

# కేజీబీవీలో బదిలీల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సమగ్ర శిశు ప్రాజెక్టు పరిధిలోని కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు

# కుమ్మర సంఘం నాయకుడి జన్మదినం సందర్భంగా అంబలి పంపిణీ

మంచిర్యాల, ప్రభాతవార్త



రాష్ట్ర కుమ్మర సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ తన 48వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో గర్భిణిలకు అంబలి పంపిణీ చేసే సేవాగుణం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీష్మమాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇలాగే పుట్టిన రోజు సందర్భంగా తమకు తోచినంత సేవ కార్యక్రమాలు చేయాలని సూచించారు. రమేష్ నిండు నూరేళ్లు ఆయూరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తానిపర్తి



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని నారాయణపూర్ ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు తండ్రి ఎర్రవెల్లి తిరుపతి రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి వేణుగోపాల రావు, గ్రామ సర్పంచ్ మూల సరోజన హరీష్, బొంతకుంటపల్లి మాజీ సర్పంచ్ జూపల్లి రాజేశ్వర్ రావు, పెరకపల్లి ఎంపిటిసి ఫకీర్ యాదవ్, నాయకులు పొన్నం పరుశరాములు గౌడ్, సతీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్త చర్యలతో అగ్ని ప్రమాదాల నివారణ



**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉంటూ అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. గురువారం స్తానిక ఐటిఐ కళాశాల ఎదురుగా గల రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్‌లో తనిఖీలు నిర్వహించి, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ఒక వేళ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై, అలాగే ఫైర్ సేఫ్టీ యంత్రాలను వినియోగించే అగ్ని ప్రమాదాలను

## కార్యదర్శుల ధర్నాకు సంఘీభావం తెలిపి విరాళం అందజేసిన పల్లె పహాడ్ సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి రూ.10వేలు విరాళాన్ని పల్లెపహాడ్ సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతినిత్యం అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వ అధికారులుగా ముందుండి ప్రజలను మమేకంగా గ్రామ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేసే గ్రామ కార్యదర్శులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం వాళ్లకు తగిన విధంగా న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు తమ కష్టకాలంలో తమకు విరాళం అందజేసినందుకు సర్పంచ్ మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, లాలయ్య, మనీ ప్రసాద్, వెంకటేష్, సాయికుమార్, కొండయ్య పాల్గొన్నారు.



# చల్లూరులో మేడారం జాతర తేదీలు ఖరారు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం చల్లూరు సమీపంలో మొదటి మేడారం జాతరాల తేదీలను ఖరారు చేశారు. మేడారంలో జరిగే సమయంలోనే చల్లూరులో కూడా జాతరను నిర్వహించనున్నారు. దీంతో వచ్చే ఏడాది 2024 ఫిబ్రవరి నెలలో చల్లూరు మేడారం జాతర జరగనుంది. 2024 ఫిబ్రవరి 21వ తేదీ మాఘ శుద్ధ పంచమి బుధవారం రోజున సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభ సూచికగా మండమెలిగే పండుగ శుద్ధి కార్యక్రమం చేపడతారన్నారు. ఫిబ్రవరి 21 మాఘశుద్ధ ద్వాదశి బుధవారం రోజున సారలమ్మ గద్దెపైకి రానుందని, అదే రోజు గోవిందరాజులు, పగిడిద్ద రాజులు గద్దెలపై కొలువధీరనున్నారని, ఫిబ్రవరి 22వ తేదీ మాఘశుద్ధ త్రయోదశి గురువారం సమ్మక్క గద్దెపైకి రానుందని, 23వ తేదీ మాగశుద్ధ చతుర్ధశి శుక్రవారం గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మలను భక్తజనులు కొలుస్తూ దర్శనాలు చేసుకొని మొక్కులు చెల్లించుకోనున్నారని వివరించారు. ఫిబ్రవరి 24 మాఘశుద్ధ పౌర్ణమి శనివారం సమ్మక్క సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్ద రాజులవన ప్రవేశం జరగనుందని, ఫిబ్రవరి 28వ



తేదీ మాఘశుద్ధ పంచమి బుధవారం తిరుగువారం పండుగతో జారత పరిసమాప్తమవుతుందని తెలిపారు. అందుకోసం ఇప్పటి నుండే ఏర్పాట్లను చేస్తున్నట్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించనున్నట్లు గ్రామస్తులు చెప్పారు.

## 16వ రోజుకు చేరుకున్న వీవోఏల సమ్మె

**- స్పందించని ప్రభుత్వం**

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందర వీవోఏల సమ్మె గురూవారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె ప్రారంభించి 16 రోజులైనప్పటికీ కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరమని వీవోఏల సంఘం పేర్కొంఇ. ఈ సంఘం ద్వారా గ్రామస్థాయిలో మహిళా సాధికారత సాధించుకోవడానికి ఎన్నో అభివృద్ధి పనులు కుంటుపడిపోయాయని సంఘం అధ్యక్షులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మా న్యాయమైన పోరాటానికి సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ మా సమస్యలపై స్పందించకపోతే మునుముందు తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని వీవోఏల సంఘం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వీవోఏలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

**- సెల్‌ఫోన్ పోతే పోలీసు స్టేషన్ ఫిర్యాదుచేయాలి**

పెంబి, ప్రభాతవార్త :



తాటిగూడ గ్రామానికి చెందిన భుక్య సుభాష్ జనవరి 12 తేదిన తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఇట్టి విషయంపై పెంబి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా టెక్ టీం రైటర్ వి.నవీన్ కుమార్ సిఈఐఆర్ ద్వారా మొబైల్‌ని ట్రేస్ చేసి మొబైల్‌నఇ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధితునికి ఎస్సై రజినీకాంత్ మొబైల్‌ను గురువారం అప్పగించారు. ఎవరైన తమ మొబైల్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్‌స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మినరసింహ జన్మదిన వేడుకలు



ముధోల్, ప్రభాతవార్త :
ముధోల్ మండలలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గురువారం రోజు శ్రీ లక్ష్మి నర్సింహస్వామి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధ శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి మందిరంలో గ్రామస్థులు పల్లకి సేవ, మహిళా భక్తులందరూ లక్ష్మిదేవి సహస్ర కుంకుమార్చన, శ్రీ లక్ష్మి నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు సాయి వైభవ్ శర్మ, సాయి భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లావణ్య రవీంధర్‌రెడ్డి, సర్పంచ్ స్వర్ణలత, దత్తాద్రి, గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కేసీఆర్ పాలన

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండంలోని పిప్రి, నగర్ గ్రామాలలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిందన్నారు. అందులో భాగంగానే మునుపెన్నడూ లేనివిధంగా అన్ని గ్రామాలలో గిట్టుబాటు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందన్నారు. రైతులెవరూ దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి, మండల బీఆర్ఎస్ కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సర్పంచ్ ముత్తవ్వ సాయన్న, ఎంపిటిసి రాణి అనిల్, వెంకటరావు, గ్రామ విడిసి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సుదర్శన నరసింహ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హోమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, పురోహితుడు రామాకాంత్ శర్మ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం వెంకటాపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరి అయిన రూ.10వేల విలువగల చెక్కును లబ్ధిదారులు మంగ నరేష్‌కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చామకూర గోపాల్ గౌడ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నక్కిర్త కనకరాజు, గ్రామశాఖ అధ్యక్షులు వస్పరి రవి, యూత్ అధ్యక్షులు శిరీష్ గౌడ్, ఐలయ్య, బిక్షపతి, వస్పరి మల్లేష్, బీ.ధనరాజు, బయన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాజాపేట ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి బదిలీ

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట ఎస్సైగా చక్కటి విధులు నిర్వర్తించిన జి.శ్రీనివాసరెడ్డి బదిలీ అయ్యారు. గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బొమ్మలరామారం పోలీస్ స్టేషన్‌కు శ్రీనివాస్ రెడ్డి బదిలీ కాగా ఆయన స్థానంలో ఉప్పల్ నుండి రాజాపేట పోలీస్ స్టేషన్ సుధకర్‌రెడ్డి బదిలీపై రానున్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వెంకటస్వామికి ఘన సన్మానం

నిర్మల్, ప్రభాతవార్త :



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణానికి చెందిన కుంటోళ్ల వెంకటస్వామిని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు నిర్మల్ టిఎన్జీవో భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎళ్లవేళలా నావంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, సూర్యకాంత్, గోవింద్ నాయక్, రోహిదాస్, సుంకెట పోశెట్టి, మారోజు గంగాధర్, సట్టిసాయన్న, జాదవ్ అశోక్ నాయక్, పురుషోత్తం, రవీంధర్, గైన భోజన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తులపై తేనెటీగల దాడి

పెంబి, ప్రభాతవార్త :
ఉపాధిహామీ పనులు చేస్తున్న వ్యక్తులపై తెనెటీగలు దాడి చేసిన ఘటన మండలంలోని నాగపూర్ గ్రామ రావి చెరువులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే నాగాపూర్ గ్రామ రావి చెరువులో పనిచేసే ఉపాధి కూలీలు పాలకుంట విజయ, పాలకుంట ఎల్లవ్వ, బోను రఘుపతి, బోను సురేఖలపై దాడిచేయగా వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొంత మంది నీటిలో, కొంతమంది వాటి దాడికి పరుగులు తీశారు. గాయపడ్డ వారు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# జూనియర్ కాలేజి మైదన పనులు వేగవంతంగా పూర్తి చేయాలి





- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

- ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కాలేజి మైదనం అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మిషన్ భగీరథ శుద్ది జల కేంద్రం తనిఖీ చేశారు, కాలేజి గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అభివృద్ది పనులను పరిశీలించారు. జిల్లా త్రాగు నీటి సరఫరాలో ఎలాంటి అటంకం లేకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేల చర్యలు తీసుకోలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను అదేశించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజ్ వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు సార్లు జిల్లాలోని ఒహెచ్ఎస్ఆర్‌లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలని అన్నారు. నాణ్యతను ప్రతి రోజు నాలుగు సార్లు పరిశీలించారు. జిల్లాలోని ఏ ప్ర గ్రామలకు మిషన్ భగీరథ నీరు వెళ్లడం లేదని పూర్తి వివరాలను తెలుపాలని అన్నారు. మే నెలఖరులోగా ప్రభుత్వ జూనియర్ కాలేజి మైదనం అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభంకు సిద్ధం చేయాలని అన్నారు. గ్రౌండ్‌లో ఎక్కువగా స్పోర్ట్స్ పెసిలిటి ఉండేలా ప్లాన్ చేయాలని అన్నారు. ఈ తనీఖిలో మిషన్ భగీరథ కార్య నిర్వహక ఇంజనీరు విజయ్ కుమార్, ఇంట్రా కార్యనిర్వహక ఇంజనీరు జానకి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డిఈఈ ప్రసాద్, ఈఈ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను

# కలిసిన రామగుండం ఎమ్మెల్యే





**గోదావరిఖని, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేశ రాజధాని ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవ అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోటి రూపాయల అవినీతిపై నిగ్గు తేల్చాలి

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపల్‌లో ఒకే ఏజెండాలో కోటి రూపాయల అవినీతి అక్రమాలకు తెరలేపారని, అధికార బిఆర్ఎస్ పార్టీ కౌన్సెలర్ భర్త చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సెలర్లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందించారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సెలర్ భర్త కోటి రూపాయల అవినీతిలో 50లక్షలు అవినీతి జరిగినట్లుగా నిరూపించేందుకు వేదిక సిద్ధం చేస్తే నిరూపిస్తానని బిఆర్ఎస్ కౌన్సెలర్ భర్త పేర్కొనడం జరిగిందని, ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డిల భాగస్వామ్యంతోనే అవినీతి జరుగుతుందని కాంగ్రెస్ కౌన్సెలర్లు వివరించారు. అధికార పార్టీ నుంచి వచ్చిన ఆరోపణలపై ఎమ్మెల్యే, చైర్ పర్సన్‌ను విచారణకు ముందుకు రాకపోవడం సిగ్గు చేటని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ ఏఈ నతీష్ ద్వారానే అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏఈ నతీష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పెద్దపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేని సురేష్ గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సెలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, తాడూరి పుష్ప కళా శ్రీమాన్, నెత్తెట్ల స్వరూప కుమార్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఉన్నారు.



# ఓసిపి 5ని పర్యటించిన ప్రత్యేక బృందం




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్టును ప్రత్యేక ఆర్అండ్‌బి బృందం గురువారం సందర్శించింది. ఓసిపి 5లో బ్లాస్టింగ్ సమయంలో తీసుకుంటున్న రక్షణ చర్యలను ఈ సందర్భంగా బృందం పరిశీలించింది. ఈ బృందంలో జిఎం ఆర్అండ్‌డి ఎండి. సుభానీ, ప్రొఫెసర్ నీట్ సూరత్కల్ కర వెంకట రెడ్డిలు ఉన్నారు. బ్లాస్టింగ్ సమయంలో డిజిఎంఎస్ అనుమతులు, ఆర్అండ్‌డి డిపార్ట్‌మెంట్ వారి సూచనల మేరకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, అనంతరం అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మేనేజర్ గనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పొనగోటి శ్రీనివాస్, బ్లాస్టింగ్ ఇన్‌ఛార్జి జి. రాములు, సీనియర్ సర్వే ఆఫీసర్ ఎండి. అలీ, అడిషనల్ మేనేజర్ కట్ట శ్రీధర్ తదితరులున్నారు.

# సమ్మెలో కార్యదర్శులు.. కష్టాల్లో పంచాయతీలు

- పల్లెల్లో కుంటుపడుతున్న అభివృద్ధి పనులు
- పంచాయతీలకు నిధులు లేక నిలిచిన పనులు
- జీతాలు లేక జీపీ ఉద్యోగుల అవస్థలు - పంచాయతీ నిధులు ఫ్రీజ్
- కార్యదర్శుల సమస్యలను పరిష్కారించాలంటున్న సర్పంచ్‌లు

**కోనరావుపేట, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలు అభివృద్ధి సాధించాలంటే సర్పంచ్‌లు ఎంత కీలకంగా వ్యవహరిస్తారో, అంతే ఎక్కువగా పంచాయతీ కార్యదర్శులు అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తూ, పలు సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేలా క్షేత్ర స్థాయిలో పని చేసేది కేవలం కార్యదర్శులే. కానీ వారు నాలుగేళ్లు ప్రజలకు సేవలందించిన వారికి, ఉద్యోగ భద్రత కల్పించకపోవడంతో, వారం రోజులుగా సమ్మెబాట పట్టారు. దీంతో గ్రామాల్లో జరిగే పలు అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. ప్రతి నిత్యం మల్టీపర్పస్ వారితో గ్రామాల్లో పలు పనులు చేయాల్సిన కార్యదర్శులు లేకపోవడంతో ఎక్కడిక్కడే పనులు నిలిచిపోయాయి. అదేవిధంగా గత యేడాది గ్రామాల్లో ఈజీఎస్ ద్వారా చేసిన పలు అభివృద్ధి పనులకు నిధులు విడుదల కాకపోవడంతో పెట్టుబడులు పెట్టిన సర్పంచ్‌లకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. 14వ ఆర్థిక సంఘం ద్వారా నాలుగు నెలల నిధులు కేంద్రం విడుదల చేసినప్పటికి, అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు, ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజ్ చేసినట్లు సమాచారం. దీంతో ట్రాక్టర్ నెల వారి కిస్తీతో పాటుగా డిజీల్, జీపీ ఉద్యోగాలకు జీతాలు నిలిచిపోయాయి. అదేవిధంగా గ్రామాల్లో చెత్త ట్రాక్టర్ రాకపోవడంతో ఎక్కడిక్కడే చెత్త, చెదారం పేరుకుపోయింది. వారం రోజులుగా కురుస్తున్నా వర్షాలకు మురికి కాలువలో చెత్తంతా పెరుకుపోయి, దుర్వాసన వెదజల్లుతున్నాయి. కార్యదర్శుల సమస్యలను సానుకులంగా ప్రభుత్వం పరిష్కరించి, తిరిగి విధుల్లో చేరేలా చర్యలు జరపాలని పలువురు కోరుతున్నారు. ఇలాగే కార్యదర్శుల సమస్యలు పరిష్కరించకపోతే, ఈ వర్షాల వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి, వ్యాధులు ప్రబలే ప్రమాదంతో పాటు అభివృద్ధి పనులు కుంటుపడుతుందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




పల్లెలో పనులకు బ్రేక్ పడింది

గోపు పర్శరాములు, సర్పంచ్‌ల ఫోరం మండల కన్వీనర్, కోనరావుపేట



కార్యదర్శుల సమ్మెతో పల్లెలో పలు అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. ఈజీఎస్ ద్వారా చేసిన పనులకు ఇప్పటికి బిల్లులు రాక సర్పంచ్‌లు అవస్థలు పడుతున్నారు. చేసిన పనులకు సైతం రికార్డులు, ఎంబీలు చేసి అధికారులకు అప్పగించిన, కార్యదర్శుల సమ్మెలో ఉండడంతో బిల్లులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అదేవిధంగా జీపీకి వచ్చే నిధులు సైతం నిలిచిపోవడంతో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచే కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే సానుకులంగా పరిష్కరించాలి. కార్యదర్శులు సైతం ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉండాలి. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే ప్రభుత్వం విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి. సర్పంచ్‌ల సమస్యలను సైతం దృష్టిలో పెట్టుకొని, నిధులను వెంటనే విడుదల చేయాలి.

# ప్రారంభోత్సవంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఢిల్లీలోని వసంత విహార్‌లో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావుతో కలిసి పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత పాల్గొన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం జరగడం పట్ల పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత సంతోషం వ్యక్తం చేశారు.

